

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక



ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 04 | శనివారం 04, ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## భారత నౌకాదళ అమ్ములపొదిలో మరో అస్త్రం

- అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' జలప్రవేశం
- విశాఖలో ప్రారంభించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

విశాఖపట్నం, ఏప్రిల్ 3 : భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్ జనరల్ అనిల్ చౌహన్, నౌకాదళ అధిపతి దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టెల్త్ సాంకేతికతతో రూపొందించిన ఈ ఫ్రిగేట్ భారత సముద్ర సరిహద్దు రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. నీలగిరి శ్రేణి 17-ఏలో నాలుగో ప్రాజెక్టుగా ఈ యుద్ధనౌకను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)లో నిర్మించారు. స్వదేశీ



ఆధునిక సాంకేతికత వినియోగంలో 75 శాతానికిపైగా సూక్ష్మ,చిన్న మధ్య తరహా పారిశ్రామిక రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థలు భాగస్వామ్యం

2లో

## రాఘవచద్దాను తొలగిస్తూ ఆప్ నిర్ణయం

- సభలో మాట్లాడే అవకాశం ఇవ్వరాదని లేఖ
- ఆప్ తీరుపై మండిపడ్డ రాఘవ్ చద్దా
- ప్రజా సమస్యలపై గొంతెత్తితే తట్టుకోలేరా?
- వీడియో విడుదల చేసిన రాఘవ్ చద్దా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 : రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ ఉపనేతగా ఉన్న రాఘవ్ చద్దాను ఆ పదవి నుంచి ఆప్ తొలగించడం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా తాజాగా స్పందించారు. తానేం తప్పు చేశానంటూ పార్టీని బహిరంగంగా ప్రశ్నించారు. ఇలాంటి ప్రయత్నాలతో తన గళాన్ని అణచివేయగలరేమో గానీ.. తనను ఓడించలేరంటూ ఓ వీడియో సందేశం విడుదల చేశారు. పార్లమెంట్‌లో నాకు ఎప్పుడు మాట్లాడే అవకాశం లభించినా.. ప్రజా సమస్యలనే లేవనెత్తుతా. బహుశా నేను ప్రస్తావించే అంశాలను సభలో సాధారణంగా చర్చించరేమో. కానీ, ప్రజా సమస్యలను ఎత్తిచూపడం ఏమైనా నేరమా అని నిలదీశారు. నేనేమైనా తప్పు చేశానా? పార్లమెంట్‌లో



నాకు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని మా పార్టీ స్వయంగా రాజ్యసభ సెక్రటరీకి చెప్పింది. అందుకే ఈ రోజు నేను ఈ ప్రశ్నలు అడగాల్సి వచ్చింది. ఎయిర్ పోర్టుల్లో ఆహార ధరలు, గిగ్ వర్కర్ల సమస్యలు, టోల్ ప్లాజా దోపిడీ, టెలికాం కంపెనీల రీఛార్జ్

2లో

## పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు

### - మాజీమంత్రి పేర్ని నానిపై పోలీస్ కేసు



మచిలీపట్నం, : మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నానిపై చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. గురువారం మచిలీపట్నం కొబ్బరి తోటలో అక్రమ నిర్మాణాల కూల్చివేత ఘటన నేపథ్యంలో పోలీసులపై మాజీ మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేశారు. చిలకలపూడి సీఐ పరమేశ్వర రావును బాడీ షేమింగ్ చేస్తూ అవమానించారు. అంతేకాకుండా పోలీసులను బెదిరించారు. పోలీసుల పట్ల మాజీ మంత్రి

2లో

## ఇరిగేషన్ అధికారులు తీరు మార్చుకోవాలి

- గత ప్రభుత్వంలో లాగా చేస్తామంటే కుదరదు
- సిఈలతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి, ఏప్రిల్ 3 : గతంలో ప్రభుత్వంలో వ్యవహరించినట్లుగా కాకుండా, ఇరిగేషన్ అధికారులు తీరు మార్చు కోవాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హెచ్చరించారు . శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిఈలతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన మంత్రి నిమ్మల నియోజకవర్గాల వారీగా కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడిక తీత, వంటి పనులకు సంబంధించిన అంచనాల తయారీపై సమీక్ష నిర్వహించారు. ఆయా



పనులకు సంబందించి మార్చి 25వ తేదీలోపు నియోజకవర్గాల వారీగా అంచనాలు రూపొందించి పంపించాలని ఆదేశించినా, ఇప్పటివరకు కొంత మంది చీఫ్ ఇంజనీర్లు సరిగా అంచనాలు సమర్పించకపోవడంతో మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, మట్టి పూడిక తీత వంటి పనులు చేయడానికి ఏప్రియల్, మే, నెలలో మాత్రమే అవకాశం ఉ

2లో

## మరో మూడు రోజులు పార్లమెంట్

- 16 నుంచి తిరిగి సమావేశాలు ప్రారంభం
- మహిళా రిజర్వేషన్ ,ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లులపై చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 : మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లు, ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లు వంటి ముఖ్యమైన బిల్లులను ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలను పొడిగించేందుకు ప్రయత్నిస్తోంది. గురువారం బడ్జెట్ సమావేశాల రెండో దశ ముగిసిన తరువాత పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడుతుందని భావించారు. అయితే, సభా కార్యకలాపాలు ముగిసిన తరువాత, ఈ నెల 16న ఉదయం 11 గంటల వరకు సభ వాయిదా పడుతుందని అధికారిక ప్రకటన వెలువడింది. లోక్‌సభ, శాసనసభలలో సీట్లను పెంచేందుకు, మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించేందుకే సమావేశాలను పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అదే సమయంలో విమర్శలు ఎదుర్కొంటున్న ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లును కూడా ఆమోదించితీరాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లుపై పార్లమెంట్ లోపల, వెలుపల భారీ నిరసనలు వెల్లువెత్తిన సంగతి విదితమే.

## మరోమారు నోరు పారేసుకున్న ఖవాజా

### - భారత్ దాడులు చేస్తే బుద్ధి చెబుతామని హెచ్చరిక



ఇస్లామాబాద్,ఏప్రిల్3 :పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. పహల్గాం దాడి జరిగి ఏడాది కావస్తున్న నేపథ్యంలో భారత్ తమపై బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇవన్నీ చూస్తుంటే వారు తమపై దాడులకు ప్రణాళికలు రచిస్తూ..రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు అనిపిస్తోందన్నారు. మరోసారి తమతో ఘర్షణకు దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తమపై జరిగే దాడులను వేగవంతమైన, ప్రణాళికాబద్ధమైన ప్రతిస్పందనతో తిప్పికొడతామన్నారు. ఇరాన్ యుద్ధాన్ని అవకాశంగా తీసుకొని పొరుగుదేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఇటీవల కేంద్ర

2లో

## అమరావతిపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

- జగన్ మానసిక పరిస్థితిపై ఆందోళన
- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శలు

విశాఖపట్నం, ఏప్రిల్ 3 : అమరావతిపై జగన్ మాట్లాడిన మాటలు చూస్తే ఆయన మానసిక పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. అమరావతిపై జగన్‌లా ఇన్ని ప్రకటనలు చేసిన వ్యక్తి ప్రపంచంలో మరెవరూ ఉండరంటూ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు. మతిస్థిమితలం లేని వ్యక్తిలా ఆయన మాటలు ఉన్నాయని అన్నారు. పరస్పర విరుద్దంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పార్లమెంట్‌లో అమరావతి



రాజధాని బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు . ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వివిధ సందర్భాల్లో రాజధాని గురించి మాట్లాడిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే విడుదల చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా అమరావతిని అంగీకరించారని.. గెలిచిన తర్వాత మూడు

2లో

## నేటి నుంచి రబీ ధాన్యం కొనుగోళ్లు

- రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,917 కొనుగోలు కేంద్రాలు
- వెల్లడించిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల

కాకినాడ, ఏప్రిల్ 3 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది.. నేటి నుంచి రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్ల ప్రారంభం కానున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన మీడియా సమావేశంలో



ఆయన ఈ వివరాలు తెలియజేశారు.. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,917 కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి

2లో

నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక
PRGI Regd. No : APTEL/26/A0819



# సంపాదకీయం

## ట్రంప్‌కు జ్ఞానోదయం అయ్యేనా ?

పిల్లికి చెలగాటం..ఎలుకకు ప్రాణ సంకటం అన్న చందంగా ఇప్పుడు అమెరికా, ఇరాన్‌ల యుద్ధం తయారయ్యింది. ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..ఇరాన్ కోలుకోలేకుండా చేయడమే లక్ష్యంగా ట్రంప్ మూర్ఖంగా ముందుకు సాగుతున్నారు. ట్రంపం ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు. ఇంటాబయటా నిరసనలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నా పట్టించుకోవడం లేదు. ఇకముందు ప్రపంచంలో ఇంధన కొరత తీవ్ర రూపం దాల్చడం ఖాయంగా కనిపిస్తుంది. ఇంధన కొరత అన్ని దేశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. దీనిగురించి ట్రంప్‌కు పెద్దగా బెంగ లేదు. ప్రజలు ఏమయితే ఏమిటన్న ధోరణిలో ఆయన యుద్ధాన్ని ప్రేరేపించారు. ప్రపంచంలో ఏ దేశంలో ఏమి జరిగినా అది మన ఇంట్లో పొయ్యిలో పిల్లి లేవాలా వద్దా అన్నంత ప్రభావం చూపుతోంది. ఇప్పటికే మనదేశంలో హోటల్ పరిశ్రమ కుదేలయ్యింది. ఇలాగే యుద్ధం కొనసాగితే దాని ప్రభావం ఎన్నాళ్లు ఉంటుందో చెప్పలేం.ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టి ఇరాన్÷–ను దెబ్బతీసినందుకు గాను ఇరాన్ కూడా గట్టిగానే ఎదురిస్తోంది. అంతు చూస్తామని అమెరికాను హెచ్చరి స్తోంది. తమకు నాలుగు వేల కిలోమీటర్ల దూరంలోని డిగో గార్షియా మీద ఇరాన్ చేసిన దాడిని తక్కువగా అంచనా వేయటం తగదని అమెరికా పూర్వ అధ్యక్షుడు బిల్ క్లింటన్ ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్‌కు హితవు పలుకుతున్నాడంటే ఇక పైనైనా ఆచితూచి నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకతను చెప్పడమే! అత్యంత అధునాతన ఎఫ్ 35 యుద్ధ విమానంపై ఇరాన్ దాడి చేసిందన్న వార్త ప్రపంచ దేశాలను ఉలికిపాటుకు గురిచేసింది. యుద్ధ తంత్ర నిపుణులు ఇరాన్ బలిమి లెక్కింపులో అమెరికా వ్యూహాన్ని తప్పుపట్టారు. తాజా వ్యూహంలో హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు సడలించేందుకు ట్రంపు నానా యాతన పడుతున్నారు. అది సాధ్యం కావడం లేదు. ఇరాన్‌తో సత్సంబంధాలు నెరపుతున్న భారత్ వంటి దేశాల నౌకలకే సేఫ్ ప్యాసేజ్ లభించింది. అయినా ప్రపంచవ్యాప్తంగా ఉన్న చమురు సంక్షోభంలో భారత్ కూడా చిక్కుకోక తప్పడంలేదు. కొన్ని నౌకలు భారతీయ పోర్టులకు చేరినా దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల కొరత బ్లాక్ మార్కెట్, రవాణా వాహనాలు చార్జీలు పెంపు వంటి అంశాల నుంచి ఎప్పటికి సాధారణ స్థాయికి చేరుకుంటుందో చెప్పలేం. హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు నుంచి తప్పించడానికి వెళ్తున్న యుద్ధ విమానాలకు శ్రీలంక అనుమతి నీయకపోవడంతో అమెరికా ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. హర్మూజ్ పై సైనిక చర్యకు ముందుకు రాని నాటో కూటమి దేశాలతో, తమ భద్రతను తామే ఏర్పాటు చేసుకోవాలని ట్రంప్ చేతులెత్తేశారు. ఆయన నిర్ణయాలకు మిత్ర దేశాల వత్తాసు లభించడం లేదు. ఇరాన్ వార్ కారణంగా ఖతార్ ఎల్ఎన్జి ఎగుమతులకు 5 ఏళ్ల పాటు దారి దొరికే పరిస్థితి లేదని తేలిపోయింది. ఇరాన్, అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం మానవ రహిత కార్యాచరణగా సాగుతోంది. కేవలం ఆయా దేశాల మౌలిక వనరుల విచ్చిత్తి పైనే దాడిగా చెప్పుకోవాలి. నెల రోజులుగా జరుగుతున్న యుద్దాన్ని విశ్లేషిస్తున్న వారెవరైనా ఈ యుద్ధం ఆగేందుకు దారి లేదని, ఆపేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని వారి వైఖరులే స్పష్టపరుస్తున్నాయి. తాజాగా ఇరాన్ అమెరికా ఉద్రిక్తతలు హిందూ మహా సముద్రానికి విస్తరించాయి. అమెరికా వ్యూహాత్మక సైనిక స్థావరం డిగో గారియాను ఇరాన్ లక్ష్యం చేసుకోవడంతో అమెరికాలో కలవరం బయలుదేరింది. ఇరాన్ వద్ద ఇలాంటి శక్తివంతమైన బాంబులున్నట్లు అంచనా వేయడంలో అమెరికా దాదాపు విఫలమైనట్లే. ఇప్పుడు అమెరికా ఆత్మరక్షణలో పడిపోయింది. అయినా ట్రంప్ తన అహంకారాన్ని వీడడం లేదు. యురేనియం శుద్ధి చేసే సామర్థ్యం ఇరాన్‌కు లేదని, అలాగే బాలిస్టిక్ క్షిపణులు తయారు చేసే సామర్థ్యం కూడాలేకుండా చేసి తాము విజయం సాధించినట్లేనని ఈ మధ్యనే ఇజ్రాయిల్ ప్రధ్రాని బెంజి మెన్ నెతన్యాహు ఒక సందర్భంలో సంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్‌ను అణ్వస్త్ర తయారీ వరకు వెళ్లకుండా చేయడమే తమ అంతిమ లక్ష్య మని అమెరికా ఇజ్రాయిల్ ప్రకటించుకున్నాయి. అదే నిజమైతే ఇప్పుడు వాళ్ళు ఆ దిశగా విజయం సాధించినట్లే. ఇజ్రాయిల్ లక్ష్యం అదే అయినప్పుడు మరికొంత కాలం యుద్దాన్ని సాగతీయడం ఉభయులకూ, ఈ ప్రపంచానికీ మంచిది కాదు. టెహ్రాన్‌పై అమెరికా– ఇజ్రాయిల్ సంయుక్తంగా చేపట్టిన యుద్ధం 34వ రోజుకు చేరుకుంది. ఇరుదేశాల పరస్పర దాడుల వల్ల పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇస్లామిక్ రిపబ్లిక్‌పై అమెరికా జరిపే ఏ భూతల దాడినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగేర్ గాలిబాఫ్ ప్రకటించారు. ఇందుకోసం 7 మిలియన్ల ఇరానీయులుసిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అమెరికాతో సంప్రదింపుల భాగస్వామిగా పేరు వినిపిస్తున్న మహమ్మద్ బఘేర్ ఖాలిబాఫ్, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికాకు సవాలు విసురుతూ వరుసగా ఆన్‌లైన్ పోస్టులు పెడుతున్నారు. అమెరికా–ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడుల కారణంగా దెబ్బతిన్నమౌలికసదుపాయాలనుతిరిగి పునరుద్ధరించడానికి నడుంబిగించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఇందుకోసం దేశవ్యాప్త కార్యక్రమం చేపట్టాలని నిర్దేశించారు. అమెరికా– ఇజ్రాయిల్ తమ దేశంపై కొనసాగిస్తోన్న నీచమైన, దురాక్రమణ దాడులను మొజ్తాబా తీవ్రంగా ఖండించారు. ఇరాన్ అభివద్ధిని విస్తరించడం, ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తంగా అమెరికాను ఎదిరించే సాహసం ఇరాన్ చేస్తోంది. ఇది అమెరికాకు ముఖ్యంగా ట్రంప్‌కు గుణపాఠం కావాలి.

## భారత నౌకాదళ అమ్ములపొదిలో మరో అస్త్రం

అయినట్లు నేవీ (ఎనిటతిజీని ఔజీలా) వర్గాలు పేర్కొన్నాయి. శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా పనిచేసే సామర్థ్యం ఈ వార్‌షిప్ ప్రత్యేకత. ఐఎన్ఎస్ తారాగిరిని గతేడాది నవంబరు 28న నేవీకి అప్పగించారు. 149 మీటర్ల పొడవు, 17.8 మీటర్ల వెడల్పుతో 6,670 టన్నుల బరువుండే ఐఎన్ఎస్ తారాగిరి కంబైన్డ్ డీజిల్/గ్యాస్ ఆధారిత ప్లాంటుతో సముద్ర జలాల్లో గంటకు 28 నాట్స్ వేగంతో ప్రయాణించగలదు. ఇందులో నిశ్శబ్ద ఫిరంగులతో కూడిన ఆధునిక టెక్నాలజీ ఉంది. బరాక్–8 వంటి విమాన విధ్వంసక, 8 బ్రహ్మోస్ నౌకా విధ్వంసక క్షిపణులు ఇందులో ఉన్నాయి. యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్ వ్యవస్థతోపాటు, శత్రువుల జాడను, ముప్పును ముందే పసిగట్టే రాడార్ వ్యవస్థ ఉంది.అరిదమన్ అనేది ఒక పదం కాదని.. ఒక శక్తి అని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. భారత్ మూడో స్వదేశీ అణు సబ్‌మెరైన్ అరిదమన్ అని తెలిపారు. దీంతో సముద్ర ఆధారిత అణు నిరోధకశక్తి మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఇరిగేషన్ అధికారులు తీరు మార్చుకోవాలి

ంటుంది. ఆతరువాత ఖరీఫ్ సీజన్ మొదలైతే పనులు చేయడానికి అవకాశం ఉండదని, గతంలో ఏప్రియల్, మే నెలలో చేయాల్సిన పనులకు జూన్ లో అనుమతులు ఇచ్చేవారని, పనులు మొదలుపెట్టిన వెంటనే కాలువలకు నీళ్ళు వదిలేవారని, దీంతో పనులు సగంలోనే వదిలేయాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ఇలా చేయడం వల్ల ఆయకట్టు చివరన ఉన్న పొలాలకు సాగు నీరందక రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుందని, ఇలా గతంలో వ్యవహరించిన తీరులో కాకుండా ముందుగానే అంచనాలు రూపొందించి, ఆర్ధిక శాఖ అనుమతులు పొందితే సీజన్ మొదలయ్యేలోగా పనులు కూడా పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. కావున నియోజకవర్గాల వారీగా పనులకు సంబందించిన అంచనాలను ఆదివారం సాయంత్రం లోగా పంపాలని సిఈలను ఆదేశించారు. గడువులోగా అంచనాలను పంపని అధికారులు సోమవారం అమరావతి సచివాలయంకు వచ్చి అంచనాలు ఎందుకు పంపలేకపోయారో సంజాయిషీ ఇచ్చుకోవలసి ఉంటుందని తీవ్రంగా మంత్రి నిమ్మల రామానాయుడు హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అత్యవసర పనుల కింద నిధులు విడుదల చేసి, కాలవల్లో పూడిక తీత, తూడు, గుర్రపుడెక్క తొలగింపు వంటి పనులను చేయడం ద్వారా ఆయకట్టు రైతులకు సాగునీరందించగలిగామని తెలిపారు. గత 5ఏళ్ళ వైసిపి ప్రభుత్వ పాలనలో కనీస నిర్వహణ పనులు సైతం పట్టించుకోకపోవడంతో ఆయకట్టు చివరి ఎకరం వరకు నీరందక రైతులు ఇబ్బంది పడ్డారని, నేడు కూటమి ప్రభుత్వం ప్రతి ఎకరాకు సాగు నీరందించడమే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నామని స్పష్టం చేశారు. కావున అధికారులు నిర్లక్ష్యం వదిలి గడువులోగా ఇరిగేషన్ పనులకు సంబందించిన అంచనాలు సమర్పించి, సీజన్ మొదలయ్యేలోగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## నేటి నుంచి రబీ ధాన్యం కొనుగోళ్లు

ఇబ్బందులు లేకుండా కొనుగోలు పక్రియను సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు.ఇక, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేస్తామని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. రైతులు తమ పంటకు సరైన ధర పొందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ధాన్యం నిల్వ మరియు రవాణా విషయంలో కూడా ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేసింది. మొత్తం 5.40 కోట్ల గోతాలను సిద్ధం చేసినట్లు, గోతాల కొరత రాకుండా మిల్లర్లతో ఇప్పటికే చర్చలు జరిపినట్లు తెలిపారు. అలాగే ధాన్యం రవాణా కోసం 17,200 లారీలను జీపీఎస్ సదుపాయంతో సిద్ధం చేసినట్లు వెల్లడించారు. మొత్తంగా, ఈసారి రబీ ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా, వేగంగా జరిగేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు ..

## అమరావతిపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

రాజధానులు అన్నారని గంటా శ్రీనివాస్ తెలిపారు. అమరావతి తీర్మానంపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశానికి కూడా హాజరు కాలేదన్నారు. పార్లమెంట్‌లో అమరావతికి వ్యతిరేకంగా ఉన్న ఏకైక పార్టీ వైసీపీ అని తెలిపారు. మొన్నటి వరకు ఉత్తరాంధ్ర అన్న జగన్.. ఇప్పుడు మావిగన్ అని అంటున్నారని అన్నారు. మాజీ సీఎంకు ఏ అంశంపైనా ఒక స్థిరమైన అభిప్రాయం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. వైసీపీకి 151 సీట్ల నుంచి 11 సీట్లకు ప్రజలు తీర్పు ఇచ్చినా జగన్ మారడం లేదన్నారు ఎమ్మెల్యే. ఏప్రిల్ 15వ తేదీ లోపు గూగుల్ శంకుస్థాపన చేయొచ్చని వెల్లడించారు. అమరావతి కలల రాజధానిని సాధించుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం అమరావతి ప్రజలను ఎన్ని ఇబ్బందులు పెట్టిందో అంతా చూశారన్నారు. రాష్ట్రపతి ఆమోదంతో జగన్ రాజధాని అమరావతిని ఇంచు కూడా కదపలేరని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

## మరోమారు నోరు పారేసుకున్న ఖవాజా

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ పాక్‌ను హెచ్చరించారు. ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్‌, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం ఆపరేషన్ సిందూర్‌లను గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు

వ్యవహరించిన తీరుపై కృష్ణా జిల్లా పోలీస్ అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో పేర్ని నానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్న మచిలీపట్నం కొబ్బరితోటలో అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు కూల్చివేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై స్పందించిన పేర్ని నాని పోలీసులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎవ్వరినీ వదలమని, తమ ప్రభుత్వం వచ్చాక అంతు చూస్తామంటూ పోలీసులను ఉద్దేశించి పేర్ని నాని వ్యాఖ్యలు చేశారు.

## రాఘవచద్దాను తొలగిస్తూ ఆప్ నిర్ణయం

విధానాల సమస్యలను లేవనెత్తితే.. అది ఆమ్‌ఆద్మీ పార్టీకే ప్రయోజనం కదా అని అన్నారు. మొన్నటికి మొన్న వివిధ రకాల పన్నులుపై నిలదీశారు. దీనివల్ల పార్టీకి ఏం నష్టం జరుగుతోంది? ఎందుకు నన్ను మాట్లాడకుండా అడ్డుకుంటున్నారు? ఇలాంటి చర్యలతో నా గళాన్ని మీరు అణచివేయగలరు. కాని, ఇది నా ఓటమి కాదు. ప్రజలు నా పక్షాన ఉన్నారు. వారికోసం ఎంత దూరమైనా వెళ్తా. నేను నది లాంటి వాడిని. సమయం వచ్చినప్పుడు వరదలా విరుచుకుపడతా అని రాఘవ్ చద్దా తన వీడియోలో పేర్కొన్నారు. రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా రాఘవ్ చద్దాను తొలగించిన ఆప్.. ఆ హోదాలో మరో ఎంపీ అశోక్ మిత్తల్‌ను నియమించింది. ఆప్ నిర్వహిస్తున్న కార్యకలాపాలకు చద్దా దూరంగా ఉంటుండటం, పార్టీ కార్యక్రమాలపై స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. రాఘవ్ చద్దా భాజపాలో చేరనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తోన్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం తీవ్ర చర్చనీయాంశ మైంది.ఎంపి రాఘవ చద్దాని ఉపనాయకుడి పదవి నుంచి తొలగించాలని గురువారం రాజ్యసభ సచివాలయానికి ఆ పార్టీ లేఖ రాసింది. సభలో రాఘవ చద్దాని మాట్లాడనివ్వకూడదని కూడా ఆ లేఖలో ఆప్ పేర్కొంది. దీనిపై ఆప్ ఎంపి రాఘవ్‌చద్దా శుక్రవారం స్పందించారు. పార్లమెంటులో ప్రజా సమస్యలను లేవనెత్తడం నేరమా? నేను ఏదైనా తప్పు చేశానా? అని ఆప్‌ని ప్రశ్నించారు. ఈ మేరకు ఓ వీడియోను ఆయన శుక్రవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.



## ‘రోడ్డు భద్రత’ పై వాహనదారులకు అవగాహన

**- సి. కె దిన్నె సి.ఐ బాల మద్దిలేటి**

కడప ఏప్రిల్ 03 : జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డి.ఎస్పీ ఎ. వెంకటేశ్వర్లు పర్యవేక్షణ లో సి. కె దిన్నె సి.ఐ బాల మద్దిలేటి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఊటుకూరు సర్కిల్ వద్ద వాహనదారులకు’రోడ్డు భద్రత’, ట్రాఫిక్ నియమ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కార్యక్రమం ను సి. కె దిన్నె సి.ఐ బాల మద్దిలేటి నిర్వహించారు. సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మైనర్ లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహనాలు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరుగుతుందన్నారు. కంపెనీ ఫిట్టెడ్ సైలెన్సర్లు కాకుండా మార్చి అధిక శబ్దం వచ్చి ధ్వని కాలుష్యం కలిగించే ఇతర సైలెన్సర్లు బిగించి నడిపే ద్విచక్ర వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. యువత ఓవర్ స్పీడ్, ర్యాష్, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రమాదాల బారిన పడుతున్నారని, డ్రైవింగ్ లో సెల్ ఫోన్ మాట్లాడటం ప్రమాదకరమని అన్నారు . మద్యం సేవించి వాహనాలు నడపకూడదని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఒక కుటుంబం ఆర్ధికంగా ఎంతో నష్టపోతుందని, కుటుంబ పెద్ద తీవ్రంగా గాయపడితే కుటుంబ సభ్యుల మనో వేదన లాంటి దుస్థితి ఎవ్వరికీ రాకూడదన్నారు. అందరూ తమ వంతు బాధ్యత గా రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు సహకరించాలని సి. కె దిన్నె సి.ఐ బాల మద్దిలేటి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహన దారులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి


**- ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు**

**-జిల్లా ఎస్.పీ షెల్కేనచికేత్ విశ్వనాథ్ హెచ్చరిక**




కడప ఏప్రిల్ 3 : ద్విచక్రవాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 238 కేసులు నమోదు చేసి, రూ. 46,590 జరిమానా విధించడం జరిగిందని జిల్లా ఎస్.పీ తెలిపారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కార్లలో వెళ్లే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రమాదకరమని , రాంగ్ రూట్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆసర్ల గంగమ్మ తల్లిని దర్శించుకున్న రాంప్రసాద్ రెడ్డి



గాలివీడు ఏప్రిల్ 03: మండలంలోని నడింవల్లిలో వెలిసిన అసర్ల గంగమ్మ తల్లిని శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దర్శించుకున్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ పూజారులు అందించిన తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ప్రార్థించి, ప్రజల సుఖశాంతి, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆశీస్సులు కోరారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు హేమకుమార్ రెడ్డి,స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# ఆయన రూటే సపరేటు

- నిరాదరణకు గురైన నిజాయితీగా పనిచేయడమే
- ప్రతి పక్షంలోనూ అంతే,,అధికారంలోనూ ఇంతే
- మన వాడే అంటూ అతని పై నిర్లక్ష్యమేలా?
-పార్టీ కోసం కష్టపడడం పంతగాని తో పోటీ పడగలరా?
- కష్టపడే అసలైన టిడిపి వారికి అందలం ఎక్కడా?









ఏపీ బ్యూరో(ప్రజా సీమ) : ఆయన కుటుంబానికి టిడిపి అంటే సొంత కుటుంబం లాంటిది. చంద్ర బాబు కుటుంబం అంటే తమ కుటుంబమే అనే అంత నమ్మకం,గౌరవం. పార్టీ కోసం,నారా కుటుంబం కోసం ఎందాకైనా వెళ్ళే అంత నిజమైన ,నమ్మకమైన నాయకుడు,కార్యకర్త. తన మామ చూపిన దారిలో సైకిల్ కి సైనికుడిగా పని చేస్తూ,ప్రతి పక్షంలో వైసీపీ దెబ్బకి పెద్ద పెద్ద నాయకులు మాట్లాడేందుకు బయటికి రాని సమయంలో తమ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆంధ్ర రాష్ట్ర మొత్తాన్ని ఒక ఊపు ఊపుతూ వైసిపి పాలనపై సెటైరికల్ వీడియోలతో గట్టిగా పోరాడిన వ్యక్తి నేడు అవకాశవాద రాజకీయాలతో, మన కుటుంబం మనకు అన్యాయం చేయదు అనే నమ్మకంతో పెద్దాయన మా భవిష్యత్తు చూసుకుంటారని విశ్వాసంతో పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ తలవంచి తన జరిగిన అన్యాయాన్ని కూడా ప్రశ్నించకుండా, పదవి ఉన్నా లేకున్నా తాను నమ్ముకున్న పార్టీని నాయకుని కి నేటికీ అండగా నిలబడడంలో ఆయన రూటే సపరేటు. ఇంతకీ ఆయన ఎవరు అనుకుంటున్నారా ఆంధ్ర రాష్ట్రంలో పొలిటికల్ అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికి సుపరిచితుడు రాష్ట్ర టిడిపి సాంస్కృతి విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్.

**నాకు అవకాశం రాకపోతుందా!**

ప్రతిపక్షంలో చాలా కష్టపడ్డాం, రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి టికెట్ ఆశించి, పొత్తులో భాగంగా జనసేనకు టికెట్ వెళ్లడం, మరో వ్యక్తి ఆ టికెట్ చేజిక్కించుకోవడంతో పార్టీ ఆదేశాల ప్రకారం పంతగాని నరసింహ ప్రసాద్ పార్టీ కోసం పనిచేశారు. అయితే కూటమీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యే టికెట్ దక్కకపోయినా కనీసం గౌరవప్రదమైన నామినేటెడ్ పదవి దక్కుతుందని ఎంతో ఆశగా ఎదురు చూశారు. అయితే రాష్ట్రస్థాయి సాంస్కృతి విభాగం టిడిపి అధ్యక్షుడిగా ఉన్న తనకు మరోసారి డైరెక్టర్ పదవి కేటాయించి అన్యాయం చేయడంతో ఈ పదవి తీసుకోవడం కంటే సాంస్కృతిక విభాగం అధ్యక్షునిగా పనిచేయడమే మంచిదని నిర్ణయించుకొని పార్టీ కోసం పనిచేస్తున్నారు. అయితే ఏ రైల్వేకోడూరు నియోజకవర్గం లో తన కష్టానికి ఫలితం లేకుండా పోయిందో ప్రస్తుతం అదే రైల్వే కోడూరు నియోజకవర్గం లో అసలైన టిడిపి కార్యకర్తలకు నాయకులకు పార్టీ చేసిన తప్పిదం ఏంటో ప్రస్తుతం స్పష్టంగా తెలిసి వస్తుంది. నేటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో ఆయన చురుగ్గా పాల్గొంటూ సాంస్కృతికంగా, ప్రజలకు తెలుగుదేశం పార్టీపై నమ్మకం కలిగిస్తూ, వివిధ వేషధారణలతో ప్రభుత్వ పథకాలను గాని, విధివిధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నారు. నేటికీ రాష్ట్రస్థాయిలో అధికార పార్టీలో ఉన్న అందరి నాయకుల్లోనూ పంతగాని నరసింహ ప్రసాద్ అంటే ప్రత్యేక అభిమానం ఉండటమే కాకుండా ఆయన కష్టాన్ని కూడా గుర్తు చేసుకునే అంత గుర్తింపు పంతగాని సొంతం. అయితే రాజకీయాలలో ఆర్థిక, సామాజిక, ఇతర కోణాలను పరిశీలించి పదవులు ఇస్తున్నారు కానీ నిజమైన నాయకులకు పదవులు దక్కకపోతే అది ఆ నాయకునితోపాటు పార్టీ కార్యకర్తలకు కూడా బాధను కలిగిస్తుందని తెలుసుకున్నప్పుడే భవిష్యత్తులో ఆయా పార్టీలకు మనుగడ సాధ్యమవుతుందని పలువురు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం పంతగాని నరసింహ ప్రసాద్ కు గుర్తింపు ఉన్న లేకపోయినా ఆయనకు వచ్చిన నష్టం ఏమీ లేదు. ఎందుకంటే పని చేసేవారు ఎక్కడైనా బతికేస్తారు. కానీ నమ్మకమైన,విశ్వాసమైన నాయకులను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తుపై భరోసా కోల్పోవడమే పార్టీల వంతవుతుంది. మరి ఇప్పటికైనా పంతగాని నరసింహ ప్రసాద్ లాంటి నాయకులను గుర్తిస్తే టిడిపికి భవిష్యత్తుకు భరోసా ఉండదు. అలా కాకుండా వలస నాయకులను, భజన నాయకులను ఆయా అవసరాలకు నెత్తిన పెట్టుకుంటే మాత్రం అది కొంపటిలా మారుతుంది కానీ విజయానికి మాత్రం వీలయ్యే పరిస్థితి ఉండదు. మరి చూడాలి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల తర్వాత అయినా నిజమైన నాయకులకు కార్యకర్తలకు టిడిపి నుండి భరోసా దక్కుతుందో లేదో?

# నిజం చెప్పిన మహిళపై నడిరోడ్డులో దాడి

- ఇదంతా యాదృచ్ఛికమా, లేక పథకం ప్రకారమా?
- మహిళపై దాడి తో జనసేన హద్దు మీరుతుందా?
- నాయకుల అతి ఉత్సాహంతో ప్రభుత్వానికి కొత్త తలనొప్పులా?
- రైల్వే కోడూరు వరుస ఘటనలపై అధిష్టాన వైఖరి ఏంటి?




ఏపీ బ్యూరో (ప్రజా సీమ) :రైల్వేకోడూరు నియోజకవర్గంలో గురువారం సాయంత్రం జరిగిన ఘటన సాధారణ గొడవ కాదు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై ఆరోపణలు చేసిన ఒక మహిళను నడిరోడ్డుపై బహిరంగంగా కొట్టడం,ఇది ఒక్కరోజు కోపం ఫలితం కాదు, గతంలో మొదలైన ఒత్తిళ్ల సిరీస్ ఇప్పుడు దాడిగా మారిందా అన్న అనుమానాన్ని బలపరుస్తోంది. ప్రజల ముందే జరిగిన ఈ దాడి వీడియోలు బయటకు రావడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ కథ ఇక్కడితో మొదలుకాలేదు. ఇదే మహిళ గతంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై పలు ఆరోపణలు చేసింది. ఆ ఆరోపణలు బయటకు వచ్చిన వెంటనే ఆమెపై ఒత్తిడులు వచ్చాయని, రాజీకి ఒత్తిడి చేశారని, బెదిరింపులు ఎదురయ్యాయని స్థానికంగా చర్చ జరిగింది. అయినప్పటికీ ఆమె వెనక్కి తగ్గలేదు. తన మాటపై నిలబడింది. అదే ఇప్పుడు ఆమెపై దాడికి కారణమైందా అనే ప్రశ్న ముందుకొస్తోంది. ఒక వ్యక్తి పై ఆరోపణలు చేస్తే అది చట్టపరంగా విచారణకు వెళ్లాలి. కానీ ఇక్కడ మాత్రం ఆరోపణలు చేసిన వ్యక్తినే టార్గెట్ చేసినట్టుగా పరిస్థితి కనిపిస్తోంది. మొదట ఒత్తిడి, తర్వాత బెదిరింపు, చివరకు నడిరోడ్డుపై దాడి,ఈ మూడు దశలు కలిపి చూస్తే ఇది యాదృచ్ఛిక ఘటనగా కనిపించడం లేదు. ఒకే లైన్‌లో జరిగిన పరిణామాల్లా అనిపిస్తోంది. అరవ శ్రీధర్ గారూ, మీ పేరు ప్రస్తావించిన మహిళను ఇలా బహిరంగంగా కొట్టేంత ధైర్యం ఎవరికొచ్చింది? మీ అనుమతి లేకుండా ఎవరైనా ఇలా చేస్తారా, లేక మీ పేరు చెప్పుకుని కొందరు గూండాలు స్వేచ్ఛగా తిరుగుతున్నారా? ఈ ఘటనపై మీరు స్పష్టంగా స్పందించాల్సిన బాధ్యత మీపై ఉంది. దాడిని ఖండిస్తారా? బాధితురాలికి రక్షణ ఇవ్వమని అధికారులను అడుగుతారా? లేక మౌనం ద్వారా ఈ దౌర్జన్యాన్ని సమర్థిస్తున్నట్టేనా? అని పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తు న్నారు. ఇంకా పెద్ద ప్రశ్న ఏమిటంటే పోలీసులు ఎక్కడ ఉ న్నారు అన్నది. ఇన్ని రోజులు ఆమెపై ఒత్తిడులు, బెదిరింపులు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నప్పటికీ ముందస్తు రక్షణ ఎందుకు ఇవ్వలేదు? నిన్న నడిరోడ్డుపై దాడి జరిగిన వెంటనే చర్యలు తీసుకున్నారా? దాడి చేసిన వారిని అరెస్ట్ చేశారా? లేక ఎవరినైనా కాపాడే ప్రయత్నమా అన్న అనుమానం ప్రజల్లో బలపడుతోంది. ఇది ఒక్క మహిళ విషయం కాదు. ఇది ఒక ప్రమాదకరమైన ట్రెండ్‌ను సూచిస్తోంది. ఒక మహిళ ఒక ప్రజాప్రతినిధిపై ఆరోపణలు చేస్తే మొదట ఒత్తిడి, తర్వాత బెదిరింపు, ఇంకా నిలబడితే దాడి ,ఇలా జరిగితే సాధారణ ప్రజలు ఇకపై ఎలా మాట్లాడగలరు? ఇది ప్రజాస్వామ్యానికి నేరుగా విసిరిన సవాల్ కాదా? ఈ కేసులో అసలు నిజాలు బయటకు రావాలంటే గత ఆరోపణల నుంచి ఇప్పటి దాడి వరకు మొత్తం టైమ్‌లైన్‌పై పూర్తి స్థాయి దర్యాప్తు జరగాలి. బాధితురాలికి తక్షణ రక్షణ కల్పించాలి. దాడి చేసిన వారిని మాత్రమే కాదు, ఆ దాడి వెనుక ఉన్న అసలు వ్యక్తులను కూడా గుర్తించాలి. రాజకీయ ఒత్తిడి ఉందా లేదా అన్న కోణంలోనూ విచారణ తప్పనిసరి. నిజం చెప్పిన ఒక మహిళను నడిరోడ్డుపై కొట్టే స్థాయికి వ్యవస్థ దిగజారితే అది పాలన కాదు భయాన్ని నాటే ప్రయత్నం. ప్రశ్నించిన వారిని మౌనం చేయడానికి దాడులు చేస్తే అది నాయకత్వం కాదు నిస్సహాయత. ఇప్పుడు సమాధానం చెప్పాల్సింది ఒక మహిళ కాదు... అధికారంలో ఉన్నవాళ్లు.మరి సమాధానం చెప్పే ధైర్యం ప్రభుత్వానికి ఉందా?

# సమస్యకు పరిష్కారం చూపుతాం

తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు





రాజంపేట,(ప్రజా సీమ) : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలపై నేరుగా చమర్తి జగన్ మోహన్ రాజు వినుతులను స్వీకరించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా వినేందుకు,వెంటనే పరిష్కార దిశగా చర్యలు చేపట్టేందుకు ఈ ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ అభివృద్ధి,సంక్షేమాలను రెండు కళ్ళుగా భావించి సమన్వయంతో పాలన సాగిస్తున్నామని చమర్తి తెలియజేశారు. అంతకుముందు భూ సమస్యలు వీటితో పాటు పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు,సామాజిక పెన్షన్లు,ఇండ్ల స్థలాలు, తాగునీటి ఇబ్బందులు తదితర అంశాలపై వినతులు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బ నరసయ్య నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మన్నూరు సొసైటీ చైర్మన్ ముళ్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,పోలి చెరువు సంఘం అధ్యక్షులు నాగినేని నాగేశ్వర నాయుడు,మండల అధ్యక్షులు రవికుమార్ నాయుడు,పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు,మండల ప్రధాన కార్యదర్శి జీవీ సుబ్బారాజు తదితర పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దప్పు కొడుతున్న దళితుడి పై చేయి చేసుకున్న అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

- వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీ కాళ్ల భాస్కర్


వేముల ఏప్రిల్ 3 :నర్సీపట్నం పండగలో ఉత్సాహంగా డప్పు కొడుతున్న దళితుల్ని బూతులు తిడుతూ.. పోలీసుల సమక్షంలోనే భాస్కర్ రావు చెంపపై కొట్టిన అయ్యన్న పాత్రుడి మీద ఎస్సీ . ఎస్టి కేసు బుక్ చేసి స్పీకర్ పదవి నుండి బహిష్కరించి క్షమాపణ చెప్పాలి అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీ కాళ్ల భాస్కర్ అన్నారు.దళితుల మీద దాడి చేయడం పనికిమాలిన చర్య ఒక గౌరవ ప్రధమమైన పదవిలో ఉండి ఇలాంటి దాడులుచేయడం ఈ కూటమి ప్రభుత్వానికి అలవాటుగా మారింది దళితులు అంటే చిన్న చూపా ఉ దాహరణకు చిలకలూరిపేట నియోజకవర్గం తుబాడు తన స్వగ్రామంలో వైస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు టీజెఆర్ సుధాకర్ బాబు గారి తల్లి అన్నమ్మ, ద్వితీయ వర్ధంతిలో కూటమి ప్రభుత్వం పోలీస్ లను పంపించి అడ్డుకోవడం హేయమైన చర్య దళితులు వర్ధంతులు జయంతులు జరుపుకోకూడదా ఈ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది.

# సుగవాసి ప్రసాద్ బాబును కలిసిన శనివారపు మోహన్ రెడ్డి




సిద్ధవటం (ప్రజా సీమ ) : రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబును రాయచోటి తన కార్యాలయము నందు శుక్రవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిసి సాల్వాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సిద్ధవటం మండలం మాజీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మాట్లాడుతూ సిద్ధవటం మండల సమస్యలను రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని త్వరలోనే మండలానికి వస్తానని సమస్యలను పరిష్కారం చేస్తానని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యువ నాయకులు ప్రతాప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముక్కా కుటుంబం


రైల్వే కోడూరు,(ప్రజా సీమ) : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని రైల్వే కోడూరు మండలం బొజ్జ వారిపల్లి గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి , మరియు వారి తనయుడు యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రజలు, నాయుకులు సన్మానించి తీర్థ ప్రసాదం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాళీయమర్దన అలంకారంలో రామచంద్రుని కరుణామృతం




ఒంటిమిట్ట (ప్రజాసీమ) : ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజైన శుక్రవారం ఉదయం స్వామివారు కాళీయమర్దన అలంకారంలో భక్తులను కటాక్షించారు. ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు జరిగిన వాహన సేవలో భజన బృందాలు భక్తిరసభరితంగా భజనలు, కోలాటాలు నిర్వహించగా, స్వామివారు పురవీధుల్లో విహరిస్తూ భక్తులను ఆనందింపజేశారు. వాహనసేవ అనంతరం ఉదయం 11 గంటలకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం వంటి పవిత్ర ద్రవ్యాలతో శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరాముల ఉత్సవమూర్తులకు విశేష అభిషేకం చేశారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు స్వామివారు అశ్వవాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి ఎ. ప్రశాంతి, సూపరింటెండ్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్‌తో పాటు పలువురు అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. ఏప్రిల్ 4న చక్రస్నానం

శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 10.30 నుండి 11.15 గంటల వరకు చక్రస్నానం వైభవంగా జరుగనుంది. అదే రోజు రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

**ఏప్రిల్ 5న పుష్పయాగం**

ఆదివారం సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు ఆలయంలో పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు.

# మిట్స్ యూనివర్శిటీ పీడి అంతర్జాతీయస్థాయిలో ప్రతిభ

## - ఛాన్సులర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి ప్రశంసలు




కురబలకోట (ప్రజాసీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీకి చెందిన ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సి.దామోదరన్ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచారని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ చెన్నైలోని ఎస్.ఆర్.ఎమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ అంతర్జాతీయ సదస్సు - అడ్వాన్స్‌డ్ స్పోర్ట్స్ సైన్స్ అండ్ ఇంటెలిజెన్స్ పెర్ఫార్మెన్స్ టెక్నాలజీస్ (స్పోర్టయింటల్ 2026) కార్యక్రమంలో డాక్టర్. సి.దామోదరన్ శారీరక విద్య మరియు క్రీడా విజ్ఞాన శాస్త్రాల పాత్ర - ఆరోగ్యం,ఫిట్‌నెస్ మరియు జీవితాంతం చురుకైన జీవన విధానం అనే అంశంపై తన పరిశోధన పత్రాన్ని సమర్పించగా ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో మూడవ స్థానంలో కాంస్య పతకం లభించిందని తెలిపారు. ఈ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా అకాడమిషియన్లు,పరిశోధకులు,క్రీడా నిపుణులు పాల్గొని క్రీడా విజ్ఞానం,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతలపై తమ పరిశోధన పత్రాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్.ఎమ్ యూనివర్సిటీ అడిషనల్ రిజిస్ట్రార్ డాక్టర్ టి.మైథిలి కాంస్య పతకం మరియు ధృవపత్రాన్ని అందజేశారు. ఈ అంతర్జాతీయ సదస్సులో ప్రతిభ చూపిన డాక్టర్ సి.దామోదరంను మిట్స్ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ యెన్ ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

# నృత్య,గాన సృజనాత్మకతను వెలికితీయడమే మా లక్ష్యం

## - థిల్లానా కల్చరల్ సొసైటీ వ్యవస్థాపకులు వెంకటేష్ స్పష్టం
## - ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు
## - హాజరైన ట్రాఫిక్ సిఐ గురునాథ్,కలికిరి సీఐ అనిల్ కుమార్




మదనపల్లె (ప్రజాసీమ) : అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె నందు థిల్లానా సాంస్కృతిక సంస్థ టాలెంట్ ఎక్స్పో పేరుతో డాన్స్,పెయింటింగ్,సింగింగ్ విభాగాలలో జిల్లాస్థాయి సాంస్కృతిక పోటీలను నిర్వహించింది. దీనికి పిల్లల నుండి మంచి స్పందన లభించింది. శుక్రవారం స్థానిక సొసైటీ కాలనీలో శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ నందు మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మదనపల్లె ట్రాఫిక్ సిఐ గురునాథ్,కలికిరి సిఐ అనిల్ కుమార్,హెడ్ కానిస్టేబుల్,ప్రముఖ వ్యాఖ్యాత రామ్మూర్తి,థిల్లానా కల్చరల్ సొసైటీ ఫౌండర్ వెంకటేష్,ఉపాధ్యాయుడు బి.వి రమణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్తమాన కాలంలో పిల్లలు సెల్ ఫోన్లకు అలవాటు పడివారిలో వున్న ప్రతిభను మరచితున్నారని గుర్తుచేశారు. వాటి నుండి వారిని దూరం చేయాలనే సదుద్దేశ్యంతో నిర్వహించిన థిల్లానా టాలెంట్ ఎక్స్పోలో పాల్గొని ప్రతిభను చాటి చెప్పిన పిల్లలను అభినందించారు. చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. చిన్నతనం నుండే దేశభక్తి సామాజిక స్పృహను,పెంపొందించుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గుడ్ విల్ కంప్యూటర్స్ వేదికగా థిల్లానా వ్యవస్థాపకుడు వెంకటేష్ ను ప్రసంశించారు. పిల్లలంతా చదువుతో పాటు కలలు,క్రీడలపైన ఆసక్తిని పెంచుకొని రాణించాలని సూచించారు. థిల్లానా కార్య నిర్వాహకులు నాగరాజ్,సురేష్,దిలీప్,జస్వంత్ లు మాట్లాడుతూ థిల్లానా టాలెంట్ ఎక్స్ పోలో మదనపల్లె,గాలివీడు,నూలివీడు,పుంగనూరు ప్రాంతాల నుండి విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. పిల్లలలో దాగి వున్న ప్రతిభను వెలికితీయడంలో అవకాశాలు కల్పించడంలో థిల్లానా ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా సామాజిక సేవా కార్యక్రమాలు,సాంస్కృతిక కార్యక్రమాల ప్రోత్సాహానికి తనవంతు సహకారం అందిస్తున్న శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత విజయ్ కుమార్ ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ముఖ్య అతిథులు చేతుల మీదుగా విజేతలకు ప్రథమ,ద్వితీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు,శ్రీ గుడ్విల్ కంప్యూటర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# బోడుమల్లదిన్నె మస్జిద్-ఎ-అక్బరిలో ప్రత్యేక ప్రార్ధనలు

## - హాజరైన మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



మదనపల్లె (ప్రజాసీమ) : ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రార్ధనలు (జుమా) ఇస్లాంలో అత్యంత పవిత్రమైనవని,పురుషులకు మసీదులో సామూహిక ప్రార్థన (నమాజ్) తప్పనిసరి అని,మధ్యాహ్న సమయంలో ఖుత్బా (ఉపన్యాసం) తర్వాత ఈ నమాజ్ నిర్వహిస్తారని మదనపల్లె వైయుస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. మదనపల్లె మండలం బోడుమల్లదిన్నె మస్జిద్-ఎ- అక్బరిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో మదనపల్లె వైయుస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ శుక్రవారం ప్రార్థనలు ఇస్లాంలో అత్యంత పవిత్రమైనవని,ఇది అల్లాహ్ తో సాన్నిహిత్యం,ఐక్యతను పెంపొందిస్తుందని తెలిపారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రిష్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. భారతదేశ సర్వమత సమ్మేళనం అని,ఇదే మన లౌకికవాదానికి నిదర్శనమన్నారు. అన్ని మతాలవారు సోదరుభావంతో మెలిగి మతసామరస్యాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాను,మహమ్మద్ నవాజ్,సయ్యద్ సాబ్,హుస్సేన్ సాబ్,షరీఫ్ సాబ్,హసన్ సాబ్,హైదర్ వలి,యూనస్,ఎన్.నవాజ్, షానవాజ్,ఫక్రుద్దీన్, సత్తార్,జైనుద్దీన్,ఇర్ఫాన్,ఖిజార్ ఖాన్,యాసిన్,అబ్దుల్లా, జబీవుల్లా,బషీర్,సమద్ తదితరులు పాల్గొన్నారు.

# స్మైల్ పాఠశాలలో మోగిత్ రెడ్డి,మేధాన్ రెడ్డిల జన్మదిన వేడుకలు

## - హాజరైన కనుగొండ మద్దిరెడ్డి,పసుపులేటి చలపతి
## - విద్యార్థులకు ఉచితంగా విద్యాసామాగ్రి వితరణ




మదనపల్లె (ప్రజాసీమ) : తంబళ్లపల్లి మల్లయ్యకొండ శ్రీమల్లికార్జున స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మరియు రెడ్డి సంఘం అధ్యక్షులు కనుగొండ మద్దిరెడ్డి మనువళ్లు మోగిత్ రెడ్డి,మేదాన్ రెడ్డిల పుట్టినరోజును పురస్కరించుకొని ఉచిత విద్యను అందిస్తున్న స్మైల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు,పెన్సిళ్లను అందజేశారు. శుక్రవారం స్థానిక బెంగుళూరు రోడ్డు నందు గల స్మైల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు మోగిత్ రెడ్డి,మేదాన్ రెడ్డిల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కనుగొండ మద్దిరెడ్డి,మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతిలు ముఖ్య అతిథులుగా హాజరు కాగా పాఠశాల విద్యార్థులు,సిబ్బంది ఘనస్వాగతం పలికారు. అనంతరం పిల్లలు సమక్షంలో కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టడం జరిగింది. అదేవిధంగా పాఠశాల విద్యార్థులందరికి విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని,ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోను తమవంతు సహాయ,సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు. కాగా తమ పాఠశాల కు వచ్చి పిల్లలు చదువుకోవడానికి అవసరమైన విద్యా సామాగ్రి ని పంపిణి చేసి,మిఠాయిలు పంచిపెట్టిన కనుగొండ మద్దిరెడ్డికి,పసుపులేటి చలపతికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిప్పిలి,కురవంక యూత్,బహుజన యువసేన అధ్యక్షులు పునీత్,గోపినాథ్,రమేష్, నాగరాజు,సాయి, హనుమంతు,రాజు,హరి,శ్రీధర్,ఇమ్మన్ తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# జీసస్ మహా త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే

## - నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు




రాజంపేట,(ప్రజా సీమ) :ఏసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకునే పవిత్ర దినం గుడ్ ఫ్రైడే అని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు కూచివారిపల్లె నందు పర్యటిస్తూ గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చి నందు ప్రత్యేక ప్రార్థనల కార్యక్రమానికి చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ మానవాళి పట్ల ప్రేమ,నిస్సహాయుల పట్ల కరుణ,శత్రువుల పట్ల క్షమ,ఆకాశమంతటి సహనం,అవధులు లేని స్నేహం,ఇవి జీసస్ జీవితం మానవాళికి ఇచ్చిన సందేశం అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్నమాచార్య యూనివర్సిటీపై కఠిన చర్యలు తీసుకోవాలి

## - టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్



రాజంపేట,(ప్రజా సీమ) : తాళ్లపాక గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అన్నమాచార్య యూనివర్సిటీ భారీ స్థాయిలో చట్ట ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్టు టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ ఆరోపించారు. చెరువు భూమిలో అక్రమంగా భవనాలు నిర్మించడమే కాకుండా,గ్రామ పంచాయతీకి చెల్లించాల్సిన పన్నులను కూడా ఉద్దేశపూర్వకంగా ఎగవేస్తున్నట్టు తెలిపారు. ఈ విషయాలను ఒంటిమిట్ట పర్యటనలో సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.

**ప్రధాన ఆరోపణలు:**

చెరువు పరిధిలో అక్రమంగా యూనివర్సిటీ భవనాల నిర్మాణం, గ్రామ పంచాయతీకి సుమారు రూ.50 లక్షల పన్ను బకాయిలు, మొత్తం భవనాల్లో కేవలం నాలుగో వంతుకు మాత్రమే పన్ను చెల్లింపు, మిగతా భవనాలను పన్ను పరిధి నుండి దాచిపెట్టి పంచాయతీ ఆదాయానికి భారీ నష్టం

**కీలక డిమాండ్లు:**

చెరువు పరిధిలో ఉన్న అన్ని అక్రమ నిర్మాణాలను తక్షణమే గుర్తించి కూల్చివేయాలి, చెరువు భూమిని ఉపయోగించిన కాలానికి సంబంధించిన పూర్తి నష్టపరిహారం పెనాల్టీలు వసూలు చేయాలి,పన్ను ఎగవేతపై పూర్తి స్థాయి విచారణ చేసి బకాయిలను వెంటనే రాబట్టాలి.బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి, సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి, సర్వే నెంబర్ 1085లో 18 ఎకరాలకు పైగా నీటి మునక ఉన్న ప్రాంత వివరాలను దాచి పెడుతూ గత తాహసిల్దార్ పీర్ మున్ని ఇచ్చిన తప్పుడు రిపోర్టులను పరిశీలించాలని డిమాండ్ చేశారు. చెరువులను ఆక్రమించడం ద్వారా పర్యావరణానికి నష్టం కలిగించడమే కాకుండా,పన్నులు ఎగవేసి గ్రామ పంచాయతీ ఆదాయాన్ని దోచుకోవడం అత్యంత తీవ్రమైన ప్రజా ద్రోహం. ఇలాంటి సంస్థలపై ప్రభుత్వం ఉదాహరణగా నిలిచేలా కఠిన చర్యలు తీసుకోవాలి" అని పోలి శివకుమార్ అన్నారు.

# డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన కూటమి నేతలు





బద్వేల్ (ప్రజా సీమ) : బద్వేలు నియోజకవర్గం, శ్రీ అవధూత కాశి నాయన మండల పరిధిలోని బసనపల్లె గ్రామంలో పోలేరమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బీజేపీ మండల ఉపాధ్యక్షుడు శ్రీ వెదురు భాస్కర్ రెడ్డి ఆహ్వానం మేరకు గ్రామానికి విచ్చేసిన ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారికి కూటమి నేతలు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు పోరుమామిళ్ళ టీడీపీ మండల అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్,చెరుకూరి రవికుమార్,అరవ శ్రీనివాసులురెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి చెంద్రాయుడు, రంగసముద్రం మాజీ సర్పంచ్ నడిపి వెంకట సుబ్బయ్య,ఆర్య వైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య,బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు బిజీవేముల నారాయణ రెడ్డి, బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బసురెడ్డి మనోహర్ రెడ్డి ,చంద్రగిరి ప్రహ్లాద్ రెడ్డి,దగ్గి రెడ్డి,పామూరి బాలిరెడ్డి,బోవిళ్ళ నరసింహ రెడ్డి,మాచుపల్లి కృష్ణారెడ్డి,గోపిరెడ్డి, ఉపత్తి సుబ్బా రెడ్డి,నరసింహ రెడ్డి, బైసాని శివరామిరెడ్డి,రాళ్ళపల్లి గిరి, గాజులపల్లి రవి,గురుప్రసాద్ రెడ్డి,గంగాధర్ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి, అందూరి వెంకట సుబ్బా రెడ్డి,మరియు స్థానిక కూటమి నాయకులు రామకృష్ణ రెడ్డి,బాల వెంకటరెడ్డి,రాజారెడ్డి,సాయిప్రసాద్, నరసింహ రెడ్డి, మునేంద్ర యాదవ్,పోలయ్య,పోలేరు, సుబ్బా రెడ్డి, తదితర స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా

## - నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు





రాజంపేట,(ప్రజా సీమ) : పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని,కార్యకర్తల సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులతో సమీక్ష సమావేశాన్ని చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో భూ అక్రమాలను అరాచకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని చమర్తి జగన్ మోహన్ రాజు సూచించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు సంక్షేమ పథకాలపై వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఈ సందర్భంగా చమర్తి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శనగ కొనుగోళ్ల పెంపుపై మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ

## - కొనుగోలు లక్ష్యం పెంచాలని కేంద్రానికి సీఎం లేఖ

## - రైతులు నష్టపోకుండా కేంద్రాన్ని కోరిన రాష్ట్ర ప్రభుత్వం

## - గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వ చర్యలు



అమరావతి,(ప్రజా సీమ) రాష్ట్రంలో శనగ ఉత్పత్తి భారీగా పెరగడంతో రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ చూపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అనుమతించిన కొనుగోలు పరిమితి సరిపోదని గుర్తించిన మంత్రి, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి అచ్చెన్నాయుడు సూచనల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాశారు. ఇప్పటికే రాష్ట్రంలో ఇప్పటికే ద్వారా మార్క్‌ఫెడ్ ద్వారా 72 వేల మెట్రిక్ టన్నులు, నాఫెడ్ ద్వారా 12 వేల మెట్రిక్ టన్నుల శనగ కొనుగోలు చేశారు. మొత్తం 84 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు పూర్తవడంతో ప్రస్తుతం ఉన్న లక్ష్యం త్వరలోనే పూర్తయ్యే అవకాశం ఉంది.రాష్ట్ర వ్యవసాయ శాఖ తాజా అంచనాల ప్రకారం ఈ ఏడాది శనగ సాగు విస్తీర్ణం 3,88,413 హెక్టార్లకు పెరిగింది. ఉత్పత్తి కూడా 4,57,365 మెట్రిక్ టన్నులకు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి 94,500 మెట్రిక్ టన్నుల శనగ కొనుగోలు లక్ష్యం మాత్రమే ఉన్నప్పటికీ, పెరిగిన ఉత్పత్తి దృష్ట్యా దానిని 4,57,365 మెట్రిక్ టన్నులకు పెంచాలని కేంద్రాన్ని కోరారు. ప్రస్తుతం మార్కెట్లో శనగ ధర కనీస మద్దతు ధర కంటే తక్కువగా ఉండటంతో రైతులు తమ మొత్తం ఉత్పత్తిని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు అదనపు కొనుగోళ్లు తప్పనిసరి అని మంత్రి అచ్చెన్నాయుడు భావించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, పెరిగిన ఉత్పత్తికి అనుగుణంగా శనగ కొనుగోలు లక్ష్యాన్ని పెంచాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

# రాజధానికి పార్లమెంటులో చట్టబద్ధత ఏపీ ప్రజల విజయం

## - టిడిపి సీనియర్ నేత సుకుమార్ బాబు ఆధ్వర్యంలో సంబరాలు



మదనపల్లె (ప్రజాసీమ) : ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంట్ నందు చట్టబద్ధత లభించడం ఏపీ ప్రజల విజయమని టిడిపి సీనియర్ నేత,విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు హర్షం వ్యక్తం చేశారు.గురువారం రాత్రి హైస్కూల్ వీధిలో టిడిపి మాజీ కౌన్సిలర్ కె.సులోచన మరియు టిడిపి శ్రేణులతో కలిసి కొవ్వొత్తులతో ఆయన సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రజా రాజధాని అమరావతి పనులు ఆగిపోయాయన్నారు.2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాజధాని అమరావతి పనులు వేగం పుంజుకున్నాయన్నారు.దీంతో భూములిచ్చిన రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపు కలిగిన నాయకుడన్నారు.అమరావతిని దేశంలోనే అత్యంత ఆదర్శవంతమైన రాజధానిగా తీర్చిదిద్దుతాడని ధీమా వ్యక్తం చేశారు.కూటమి పాలనలో ఏపీ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని,పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి,కూటమి నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గ్రామల అభివృద్ధికి సహకారం అందిస్తా

## - ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు, ఏప్రిల్ 3 : గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని ,గ్రామ అభివృద్ధి పనుల్లో ఎప్పుడు ముందుండి పనిచేస్తానని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. వనిపెంట గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 25 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన స్మశాన వాటికను శుక్రవారం సుధాకర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి పనుల్లో ఎప్పుడు ముందుండి పని చేస్తానని, మంజూరైన స్మశాన వాటికల నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# గంగారపు రాందాస్ చౌదరిని కలిసిన రఘురామ చౌదరి





మదనపల్లె (ప్రజాసీమ) : ఇటివల జనసేన పార్టీలో చేరిన ప్రముఖ వ్యాపారవేత్త రఘురామ చౌదరి శుక్రవారం మదనపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి రాందాస్ చౌదరిని మదనపల్లి కమ్మవీధి జనసేన పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఒకరినొకరు సత్కరించుకొని శుభాభినందనలు తెలియచేసుకొని, జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తామని తెలియశారు. అనంతరం మదనపల్లె ఏఎంసి ఛైర్మన్ జంగాల శివరాం రాయల్ మాట్లాడుతూ ప్రముఖ వ్యాపారవేత్త రఘురామ చౌదరి జనసేనలోకి రావడం శుభసూచకమన్నారు. ఆయన రాకతో పార్టీ మరింత బలోపేతమవుతుందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సారధ్యంలో పార్టీని అత్యంత బలమైన శక్తిగా తయారు చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఐ.టి విభాగం నాయకులు కల్లూరు లక్ష్మి నారాయణ, మదనపల్లి రూరల్ మండలం అధ్యక్షులు గ్రానైట్ బాబు, తంబళ్ళపల్లె నాయకులు ఎం.ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, గుండాల రామచంద్ర, పూతలపట్టు జనసేన నాయకులు మునికేశవ (కిరణ్), కార్యదర్శి నెహ్రూ రాయల్, స్టేట్ ఐ.టి మరియు ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ వుయ్యాల శ్రీనివాస్, కాణిపాకం మాజి బోర్డు మెంబర్ పూల ప్రభాకర్, ఏపీ శివయ్య, యాదమర్రి కుమార్, తవణంపల్లె ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్‌పై లైంగిక ఆరోపణలు చేసిన మహిళపై దాడి జరిగిన ఘటన తీవ్ర సంచలనంగా మారింది

రైల్వేకోడూరు, (ప్రజాసీమ): అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్‌పై లైంగిక ఆరోపణలు చేసిన మహిళపై దాడి జరిగిన ఘటన తీవ్ర సంచలనంగా మారింది. ఈ ఘటనలో జనసేన పార్టీ నాయకుడు తాతంశెట్టి నాగేంద్రతో పాటు అతని అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్న సాయంత్రం రైల్వే కోడూరు టోల్గేట్ సమీపంలో ఈ దాడి జరిగినట్లు బాధితురాలు హర్షవీణ ఆరోపిస్తోంది. ఎమ్మెల్యే పై లైంగిక ఆరోపణలు చేసిన నేపథ్యంలో కక్ష సాధింపుగా తనపై దాడి జరిగిందని ఆమె తెలిపింది. టోల్గేట్ వద్ద తనను మరియు తనతో వచ్చిన వారిని కర్రలు, రాడ్లతో దాడి చేశారని హర్షవీణ పేర్కొంది. ఈ దాడి ఎమ్మెల్యే సమక్షంలోనే జరిగిందని ఆమె తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ ఘటనలో హర్షవీణతో పాటు ఆమె అడ్వకేట్ తమ్ముడు గోపిపై కూడా దాడి చేశారని తెలిపింది. మా క్లయింట్ కేసు వాదిస్తున్నందుకే మాపై దాడి జరిగిందనీ లాయర్ తెలిపారు. మా తమ్ముడు గోపి కేవలం సంతకాలు చేయించుకునేందుకు రైల్వే కోడూరుకు వచ్చాడు. అతనికి రాజకీయ పార్టీలతో ఎలాంటి




సంబంధం లేదు. ఇలా దాడి చేయడం పూర్తిగా తప్పు" అని లాయర్ తెలిపారు. దాడి వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని బాధితురాలు ఆరోపిస్తోంది. తనకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేసింది. ఈ ఘటనకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రూపానందరెడ్డి, ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, జనసేన నాయకుడు తాతంశెట్టి నాగేంద్ర బాధ్యులని హర్షవీణ ఆరోపించింది. తాను ఇటీవల నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు ఇచ్చిన కారణంగానే ఈ దాడి జరిగిందని తెలిపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దాడిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# న్యూఢిల్లీలో అఖిల భారతీయ గోరక్ష మహాసంఘ్ సమావేశం

## - హాజరైన ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ వేంపల్లి అష్రఫ్



మదనపల్లె (ప్రజాసీమ) : అఖిల భారతీయ గోరక్ష మహాసంఘ్ (ఏబిజీఆర్ఎం) జాతీయ అధ్యక్షులు కలీం భారతి నేతృత్వంలో ఢిల్లీలో శుక్రవారం సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో గోసంరక్షణ కార్యకలాపాలను బలోపేతం చేయడంలో ఈ సమావేశం కీలక ముందు అడుగుగా కనిపించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గోరక్ష మహాసంఘ్ కార్యకలాపాలను విస్తరించడం, గ్రాస్ రూట్ స్థాయి నుండి సంస్థను బలోపేతం చేయడంపై చర్చించారు. ?కలీం భారతి మార్గదర్శకత్వం జాతీయ అధ్యక్షులుగా ఆయన, గోవుల సంరక్షణ కోసం మైనారిటీలు మరియు అన్నివర్గాల ప్రజలను కలుపుకుని పోవాలనే ఆలోచనను ప్రోత్సహించారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్తకమిటీల ఏర్పాటు మరియు గోశాలల నిర్వహణ, గోవుల అక్రమ రవాణా నిరోధానికి తీసుకోవాల్సిన చర్యల గురించి ఈ సమావేశంలో ప్రణాళికలు రూపొందించినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అయూబ్ ఖాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వేంపల్లి అష్రఫ్, తదితరలు పాల్గొన్నారు

# సమస్యలను పరిష్కరించేందుకే ప్రజాదర్బార్

## -తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట. ఏప్రిల్. 3: ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలపై నేరుగా చమర్తి జగన్ మోహన్ రాజు వినుతులను స్వీకరించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వెంటనే పరిష్కార దిశగా చర్యలు చేపట్టేందుకు ఈ ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమాలను రెండు కళ్ళుగా భావించి సమన్వయంతో పాలన సాగిస్తున్నామని చమర్తి తెలియజేశారు. భూ సమస్యలు, వీటితో పాటు పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, సామాజిక పెన్షన్లు, ఇండ్ల స్థలాలు, తాగునీటి ఇబ్బందులు తదితర అంశాలపై వినతులు




అందాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మన్నూరు సొసైటీ చైర్మన్ ముళ్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, పోలి చెరువు సంఘం అధ్యక్షులు నాగినేని నాగేశ్వర నాయుడు, మండల అధ్యక్షులు రవికుమార్ నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి జీవీ సుబ్బారాజు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతిపై రేణుకా చౌదరి వ్యాఖ్యలు సబబు కాదు

## - ఆర్.సి.డి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి ఆరోపణలు


మదనపల్లె (ప్రజాసీమ) : ఏపీ రాజధాని అమరావతి అంశంపై జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దేశ అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంట్ భవనంలో రేణుకా చౌదరి ఇది అమరావతి కాదు, కమ్మరావతి అని వ్యాఖ్యానించడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్న ప్రతి ఒక్కరి మనసులో ఉత్పన్నమవుతోందన్నారు. పార్లమెంట్ వంటి గౌరవప్రదమైన వేదికపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా సమాజంలో విభేదాలు రేకెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను కులాల ఆధారంగా విభజించేలా భావనలు వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ మరియు భారతీయ జనతా పార్టీల వైఖరి ప్రజల్లో మరింత అనుమానాలను కలిగిస్తోందన్నారు. ఈ పార్టీలకు కేవలం ఒకే కమ్యూనిటీ ఓట్లు మాత్రమే అవసరమా, ఇతర కమ్యూనిటీ ప్రజల ఓట్లు అవసరం లేదా, మిగతా వర్గాల ప్రజలు మనుషులే కాదా అనే ప్రశ్నలు సహజంగానే ఎదురవుతాయన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను ఖండించకపోవడం ద్వారా సమాజంలో విభజన, ద్వేష భావాలు పెరిగే ప్రమాదం ఉంది. ఇది కేవలం ఒక వ్యాఖ్య



మాత్రమే కాదు, రాష్ట్ర ఐక్యతను దెబ్బతీసే ఆలోచనలకు దారితీసే ప్రమాదకర సంకేతమన్నారు. సమాజాన్ని కులాల ఆధారంగా విడగొట్టే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించలేమని, అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరి రాజధాని, అన్నివర్గాల ప్రజల పన్నులతో నిర్మితమవుతున్న ఈ నగరం ఎవరికీ సొంతం కాదని, ప్రతి ఒక్కరికీ సమానంగా చెందుతుందన్నారు. కాబట్టి, ఒక వర్గానికి మాత్రమే అనుకూలంగా భావించే విధంగా మాటలు రావడం, వాటిపై మౌనం కొనసాగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, అందు వల్ల కూటమి పార్టీలకు చెందిన నాయకులు వెంటనే స్పందించి తమ వైఖరిని స్పష్టంగా వెల్లడించాలని, రాష్ట్రంలో సామరస్యాన్ని కాపాడటం, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడం వారి బాధ్యత అని స్పష్టం చేశారు.

# మహిమాన్వితమైనది రామనామం

రాజంపేట, (ప్రజా సీమ) : రామనామం ఎంతో మహిమాన్వితమైనదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. రామ నవరాత్రులలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఆయన తాళ్లపాక అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ధార్మికోపన్యాసం చేశారు. టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ డాక్టర్ టి గోపిబాబు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో రామనామం విశిష్టత పైన ఉపన్యసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామనామ స్మరణ వలన ఇహపర సుఖములు కలుగుతాయని అన్నారు. విశ్వ మానవులందరూ భవబంధములను దాటుకొనుటకు రామనామ స్మరణ ఉపకరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ, పెద్దల పన్నులంటే భయం

## - సామాన్యుల పై కడప కార్పొరేషన్ కొరడా

## -కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం

కడప, ఏప్రిల్ 3,: కడప నగరంలో ప్రభుత్వ ఆస్తులు, పెద్దల ఆస్తుల పన్నుల వసూలు ను గాలికి వదిలేసి కేవలం సామాన్య ప్రజలపై కడప మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది కొరడా ఝుళిపించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఆస్తులు, ధనవంతుల ఆస్తి, నీటి, వాణిజ్యం, ఖాళీ స్థలాలు ఇతర పన్ను బకాయిల వసూలు ను కడప నగరపాలక సంస్థ గాలికొదిలేసిందని ఆరోపించారు. కడపలోని తన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024- 2025 వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇటీవల కడప కార్పొరేషన్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు గుంపులుగా, గ్రూపులుగా వెళ్లి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని విమర్శించారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని క్రమశిక్షణ రాహిత్యంగా కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పన్ను వసూళ్లకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కడప నగరంలో సుమారు మూడు లక్షల మేర నివాసయోగ్యమైన గృహాలు, ఇతర ఖాళీ ప్రదేశాలు ఉన్నాయన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన పన్ను వసూలు చట్ట ప్రకారం, ప్రజలు ఆస్తి నీటి ఇతరత్రా పన్నులను చెల్లించడంలో ఆలస్యం చేసిన పక్షంలో పెనాల్టీ కింద అదనంగా వడ్డీ చెల్లిస్తున్నారన్నారు. ప్రజలు పన్నులు ఆలస్యంగా చెల్లిస్తున్నందున ఇందుకు ప్రతిగా, శిక్షగా కార్పోరేషన్ పెనాల్టీ వసూలు చేస్తున్నట్లు వివరించారు. కానీ ఇటీవల కూటమి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధుల ఆదేశం మేరకు కడప కార్పొరేషన్ అధికారులు, సచివాలయ




ఉద్యోగులు కొందరు అత్యుత్సాహం ఎక్కువగా ప్రదర్శించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. వీధులలో ఇళ్ల వద్ద ప్రైవేట్ కంపెనీల గ్యాంగ్ తరహాలో పన్ను చెల్లించని సామాన్య జనాల ఇంటి పైకి వెళ్లి నాన్న యాగి చేస్తున్నారన్నారు. నీటి సరఫరా పైపులైను కట్ చేస్తామని బెదిరించడం, బిగ్గరగా మాట్లాడటం, అతిగా ప్రవర్తించడం, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. కడప మున్సిపల్ కార్పొరేషన్, సచివాలయాల కొందరు అధికారులు, సిబ్బంది స్వయంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటివరకు 60 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు కార్పొరేషన్ కార్యాలయంలో కేకులు కట్ చేసిన అధికారులు, కడప నగరంలోని ప్రభుత్వ కార్యాలయాలు సుమారు రెండు దశాబ్దాల నుండి చెల్లించాల్సిన కోట్లాది రూపాయల పన్నుల వసూలు పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అంతేకాకుండా ధనికులు, పెద్దలుగా చలామణి అవుతున్న వారి వాణిజ్య సముదాయాలు, గృహాలు, ఆస్తుల పన్నులు , నీటి పన్ను, ఖాళీ ప్రదేశాల పన్నుల జోలికి వెళ్లడానికి ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక ప్రజాసీమ జాతీయ తెలుగుదినపత్రిక



# ఆరోగ్యం



## వేసవి కాలంలో ఇవి తింటే ఫుల్ ఎనర్జీ వస్తుంది

వేసవి కాలం వచ్చేసింది. ఎండలు మార్చి నెల మొదలుకాకముందే ఎండలు దంచికొడుతున్నాయి. ఇలాంటి ఎండలో శరీరాన్ని హైడ్రేటెడ్‌గా, చల్లగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. అలాగే ఈ కాలంలో ఏది పడితే అది తింటే ఆరోగ్యం కూడా దెబ్బ తింటుంది. హెవీ ఉష్ణోగ్రత, సూర్య క్రాంతి వల్ల శరీరానికి తగిన ఆహారం అవసరం. మనం తీసుకునే ఆహారాలు శరీర ఉష్ణోగ్రతను క్రమంలో ఉంచడంలో, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో దోహదం చేస్తాయి. వేసవిలో జీర్ణవ్యవస్థ బలహీనంగా మారే అవకాశం ఉంటుంది. అలాగే శరీరంలో నీటి కొరత కూడా ఏర్పడుతుంది. ఇలాంటి సమయంలో కొన్ని ఆహార పదార్థాలు ఈ లోపాన్ని పరిష్కరించడంలో సహాయపడతాయి. ఇప్పుడు, వేసవిలో మన ఆరోగ్యానికి అనుకూలమైన ఆహారాల గురించి తెలుసుకుందాం.

పుచ్చకాయ: వేసవిలో తినడానికి పుచ్చకాయ అనువైన పండు. ఇందులో దాదాపు 92% నీరు ఉండడం వల్ల ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. పుచ్చకాయలో విటమిన్ %ఙ, ఌ%, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మానికి మెరుపు ఇస్తాయి. అలాగే, శరీర బలహీనతను తగ్గించి, శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.

దోసకాయ:

వేసవిలో తినడానికి దోసకాయ కూడా చాలా మంచి ఆహారం. ఇందులో కూడా వాటర్ కంటెంట్ కొంచెం ఎక్కువ మొత్తంలో ఉంటుంది. కాబట్టి ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. దోసకాయలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు ఫైబర్ పుష్కలంగా ఉంటాయి, ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ పండులోని తక్కువ కేలరీలు, ఉండడం వలన దీనిని తింటే బరువు కూడా పెరగరు. పెరుగు: వేసవి కాలంలో పెరుగును ఆహారంలో భాగం చేసుకోవడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పెరుగు శరీరాన్ని చల్లగా ఉంచుతుంది, అలాగే తాజాదనాన్ని కాపాడుతుంది. స్మూతీ, రైతా లేదా సలాడ్‌లో కూడా పెరుగు ఉపయోగించవచ్చు.

కొబ్బరి నీళ్లు: వేసవి అంటే మనకు గుర్తొచ్చేది కొబ్బరి నీళ్లు. ఇది సహజంగా శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. కొబ్బరి నీళ్లలో ఉన్న పొటాషియం, సోడియం, ఖనిజాలు శరీరాన్ని చల్లగా ఉంచటంతో పాటు నిర్జలీకరణాన్ని నివారించడంలో సహాయపడతాయి.

పుదీనా: పుదీనా వేసవిలో శరీరాన్ని చల్లబరచడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పుదీనా శరీరంలోని జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పుదీనా టీ లేదా షర్బత్ తాగడం వల్ల కండరాలను రిలాక్స్ అవుతాయి. అలాగే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడతాయి.

## గుజరాత్,మహారాష్ట్ర స్పెషల్ రెసిపి..



తెలుగు వంటలు

పెరుగుతో తయారు చేసే సంప్రదాయ భారతీయ డెజర్ట్ శ్రీఖండ్ ఎప్పుడైనా తిన్నారా? గుజరాత్, మహారాష్ట్రలో ఇది బాగా ప్రాచుర్యం పొందింది..పండుగలు,ప్రత్యేక సందర్భాలలో గుజరాత్, మహారాష్ట్రలో దీనిని ఇళ్లల్లో తయారుచేస్తుంటారు. శ్రీఖండ్ రుచికరమైనదమేకాకుండా ఆరోగ్యకరమైనది కూడా. ఇది కాల్షియం, ప్రోటీన్ ల గొప్ప మూలం. జీర్ణక్రియకు, రోగనిరోధక శక్తి పెంచడానికి,చర్మాన్ని మృదువుగా తేమగా ఉంచడానికి ఆరోగ్యానికి, జుట్టుకు ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. ఆరోగ్యానికి ఎంతో మేలుచేసే టేస్టీ శ్రీఖండ్ ని ఇంట్లో చాలా ఈజీగా తయారుచేసుకోవచ్చు. దీనిని తయారుచేయడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

శ్రీఖండ్ తయారుచేయడానికి కావాల్సిన పదార్థాలు పెరుగు – 1 లీటరు చక్కెర – 1 కప్పు యాలకుల పొడి – 1 టీస్పూన్ కుంకుమపువ్వు – కొన్ని పలుకులు బాదం, పిస్తా, జీడిపప్పు – గార్నిష్ కోసం

శ్రీఖండ్ తయారీ విధానం –శ్రీఖండ్ తయారీ కోసం ముందుగా పెరుగును ఒక పలుచని గుడ్డలో వేసి దానిని రాత్రంతా వేలాడదీయాలి. దీని వలన పెరుగులోని నీరు మొత్తం పోయి చిక్కటి పెరుగు మిగులుతుంది. –ఇప్పుడు ఈ చిక్కటి పెరుగును ఒక గిన్నెలో వేసి ఇందులోనే చక్కెర, యాలకుల పొడిని వేసి కలపాలి. –చక్కెర పూర్తిగా కరిగే వరకు ఈ మిశ్రమాన్ని కలుపుతూ ఉండాలి.

–కుంకుమపువ్వును కొద్దిగా వేడి పాలలో కలిపి ఆ మొత్తాన్ని ఈ మిశ్రమంలో కలపాలి. –ఇప్పుడు ఈ శ్రీఖండ్ మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో 2-3 గంటలు చల్లబర్చాలి. –చివరగా బాదం, పిస్తా, జీడిపప్పులతో గార్నిష్ చేయండి. అంతే టేస్టీ శ్రీఖండ్ రెడీ. దీనిని చల్లగా తింటుంటే ఆహా ఏమి రుచిరా అని తీరాల్సిందే. –మీరు మీ రుచికి అనుగుణంగా వివిధ రకాల శ్రీఖండ్‌లను తయారు చేయవచ్చు. మామిడి పండ్ల గుజ్జుతో లేదా స్ట్రాబెర్రీ పండ్ల గుజ్జుతో, గులాబీ రేకులతో అయినా శ్రీఖండ్ తయారుచేసుకోవచ్చు.

## మనిషన్న వాడు ఉదయాన్నే తినాల్సిన బ్రేక్‌ఫాస్ట్



రోజులు మారుతున్నాయి, కొత్త కొత్త టెక్నాలజీ బయట పడుతుంది. అయినప్పటికీ మనుషులు ఆహరం విషయం మళ్ళీ వెనక్కి వెళ్తున్నారు. పాత కాలం నాటి ఆహారమే తీసుకోవడానికి ఇష్టపడుతున్నారు. చాలా మంది మళ్ళీ మిల్లెట్స్ భోజనం తినేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అలాంటి మిల్లెట్స్‌తో ఉదయాన్నే ఉప్మా చేసుకుంటే ఆరోగ్యానికి ఆరోగ్యంతో పాటు రుచికరమైన భోజనం తిన్న ఫీలింగ్ కలుగుతుంది. కానీ చాలా మందికి ఈ అరికెలతో ఉప్మా ఎలా చేసుకోవాలి అనేది తెలియదు. అందుకే ఈ స్టోరీలో అరికెలతో ఉప్మా ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది వివరించాము. స్టోరీని పూర్తిగా చదివి, మీరు ట్రై చేయండి.

అరికెలతో ఉప్మా తయారీకి కావాల్సిన పదార్థాలు

1 కప్పు అరికెలు 1 ఉల్లిపాయ 2 పచ్చిమిర్చి 1/4 టీస్పూన్ పసుపు పొడి 1/2 టీస్పూన్ ఆవాలు 1 టీస్పూన్ మినపప్పు 1/2 టీస్పూన్ శనగపప్పు 1 టేబుల్ స్పూన్ వేరుశనగ 1 ఎండు మిర్చి 1/4 టీస్పూన్ జీలకర్ర

1 రెమ్మ కరివేపాకు 2 టీస్పూన్ నూనె రుచికి తగినంత ఉప్పు తాజా కొత్తిమీర

**తయారీ విధానం:** ముందుగా అరికెలను కడిగి పక్కన పెట్టండి(నానబెట్టవద్దు) ఆపై ఉల్లిపాయలు, ఎండుమిర్చి, కూరగాయలు తరిగి సిద్ధంగా పెట్టుకోండి. ఇప్పుడు బాణాలిలో నూనె వేడి చేసి, వేడయ్యాక ఆవాలు, జీలకర్ర, ఎండు మిరపకాయలు వేసి చిటపటలాడనివ్వాలి. ఆపైన మినపప్పు, శనగపప్పు వేసి కొద్దిగా రంగు మారే వరకు దోరగా వేయించాలి. పప్పులు రంగు మారాక అందులో కరివేపాకు, తరిగిన ఉల్లిపాయలు, మిరపకాయలు, కూరగాయలు వేసి వేయించాలి. కూరగాయలు ఉడికిన తర్వాత అరికెలు, రుచికి సరిపడా ఉప్పు వేసి మృదువుగా కలపండి. కొన్ని నిమిషాలు ఉడికించి, మంటను ఆపివేసి, కొత్తిమీర చల్లండి. అంతే ఎంతో రుచికరమైన ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే అరికెల ఉప్మా సిద్ధమైనట్లే.

## తెలుగింటి అసలైన రోటి పచ్చడి ఇదే గురూ, రుచి మాత్రం వేరే లెవెల్‌లో ఉంటుంది, ఎలా చేసుకోవాలో తెలుసా?




మన రెండు తెలుగు రాష్ట్రాలతో ఉలవలతో చాలా ప్రత్యేకమైన వంటలు చేసుకుంటూ ఉంటారు. వాటిలో ఉలవ పచ్చడి చాలా ఫేమస్. చాలా ప్రాంతాల్లో దీనిని ఎంతో ఇష్టంగా చేసుకొని తింటుంటారు. ఈ ఉలవ పచ్చడి తినడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. అలాగే ఇది చాలా అంటే చాలా రుచికరంగా ఉంటుంది. పాతకాలం మనుషులు దీనిని ఎంతో పర్ఫెక్ట్‌గా చేస్తారు. కానీ ఈ కాలం మనుషులకు అది సాధ్యం కాదని చెప్పుకోవచ్చు. అయితే ఈ స్టోరీలో పాతకాలం పద్దతిలో ఉలవ పచ్చడి ఎలా చేసుకోవాలి దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది తెలుసుకుందాం.

ఉలవ పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు ఉలవలు – 1 కప్పు ఎండు మిరపకాయలు – 5-6 చింతపండు – చిన్న నిమ్మకాయ సైజు అంత వెల్లుల్లి రెబ్బలు – 4-5 జీలకర్ర – 1/2 టీస్పూన్ ఆవాలు – 1/2 టీస్పూన్ కరివేపాకు – 1 రెమ్మ ఉప్పు – రుచికి తగినంత నూనె – 2 టేబుల్ స్పూన్లు.

ఉలవలు పచ్చడి తయారీ విధానం: ముందుగా ఉలవలను శుభ్రంగా కడిగి, నీటిలో 2-3 గంటలు నానబెట్టాలి. నానిన ఉలవలను కుక్కర్లో వేసి, కొద్దిగా నీరు పోసి 2-3 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. ఉడికించిన ఉలవలను చల్లారనివ్వాలి. ఇప్పుడు మిక్సీ జార్లో ఎండు మిరపకాయలు, చింతపండు, వెల్లుల్లి, జీలకర్ర, ఉప్పు వేసి మెత్తగా రుబ్బుకోవాలి. రుబ్బిన మిశ్రమాన్ని ఉడికించిన ఉలవలకు కలపాలి. బాణాలిలో నూనె వేడి చేసి, ఆవాలు, కరివేపాకు వేసి తాళింపు చేసి పచ్చడిలో కలపాలి. అంతే, ఉలవల పచ్చడి రెడీ! దీనిని వేడి వేడి అన్నంలో కలుపుకొని తింటే ఆ రుచి అద్భుతంగా ఉంటుంది. ఒక్కసారి తింటే ఇంకోసారి జన్మలో దీనిని వదలరు.

# సినిమా న్యూస్



## ముహూర్తం కుదిరింది.. సేతుపతి- సాయి పల్లవి మూవీ సెట్ పైకి వచ్చేది ఆరోజే!



సినీ ప్రేమికులకు ఇది నిజంగానే అదిరిపోయే గుడ్ న్యూస్. విలక్షణ నటుడు విజయ్ సేతుపతి, నేచరల్ బ్యూటీ సాయి పల్లవి జంటగా లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం తెరకెక్కించబోయే క్రేజీ ప్రాజెక్ట్ షూటింగ్ డేట్ ఫిక్స్ అయిపోయింది. ఎప్పుడెప్పుడు ఈ కాంబినేషన్ సెట్స్ పైకి వెళ్తుందా అని ఎదురుచూస్తున్న అభిమానులకు జూన్ నెలలో తీపి కబురు అందబోతోంది. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాపై ఇండస్ట్రీలో ఇప్పుడే భారీ అంచనాలు మొదలయ్యాయి. మణిరత్నం దర్శకత్వంలో విజయ్ సేతుపతి, సాయి పల్లవి నటిస్తున్న ఈ కొత్త సినిమా జూన్ నెల నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది. మద్రాస్ టాకీస్, లైకా ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని చాలా పక్కా ప్లానింగ్‌తో పూర్తి చేయాలని మణిరత్నం భావిస్తున్నారు. కేవలం 40 నుంచి 50 రోజుల్లోనే మొత్తం షూటింగ్ పార్ట్ కంప్లీట్ చేసేలా షెడ్యూల్స్ డిజైన్ చేశారట. ఉగాది పర్వదినం సందర్భంగా అనౌన్స్ చేసిన ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని అప్‌డేట్స్ త్వరలోనే రానున్నాయి. ప్రస్తుతం సాయి పల్లవి చేతిలో భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. బాలీవుడ్ అమీర్ ఖాన్ కొడుకు జునైద్ ఖాన్‌తో కలిసి ఆమె నటించిన 'ఏక్ దిన్' సినిమా మే 1న రిలీజ్ కాబోతోంది. దీంతో పాటు నితీష్ తివారీ దర్శకత్వంలో వస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణం'లో సీతగా నటిస్తోంది. రణబీర్ కపూర్ రాముడిగా, యష్ రావణుడిగా నటిస్తున్న ఈ సినిమాపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ బిజీ షెడ్యూల్స్ మధ్యలోనే మణిరత్నం సినిమా కోసం డేట్స్ అడ్జస్ట్ చేసింది ఈ టాలెంటెడ్ బ్యూటీ. సాయి పల్లవి కేవలం మణిరత్నం సినిమాకే పరిమితం కాకుండా, ధనుష్ సరసన 'ఇ55' చిత్రంలో కూడా నటిస్తోంది. రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమా షూటింగ్ కూడా శరవేగంగా సాగుతోంది. ఇక విజయ్ సేతుపతితో ఆమె మొదటిసారి నటిస్తుండటం విశేషం. ఇక వీరిద్దరూ అద్భుతమైన పెర్ఫార్మర్స్ కావడంతో, తెరపై వీరి కెమిస్ట్రీ ఎలా ఉండబోతుందోనని ఫ్యాన్స్ ఇప్పుడే చర్చించుకుంటున్నారు. మణిరత్నం లాంటి దర్శకుడు వీరిని ఎలా చూపిస్తారో అన్నది ఆసక్తికరంగా మారింది. మొత్తానికి 2026 సంవత్సరం సాయి పల్లవి ఫ్యాన్స్‌కు పండగే అని చెప్పాలి.

## ముగ్గుర య్యామన్న రష్మిక.. అసలు విషయమిదేనా?



స్టార్ హీరోయిన్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న చేసిన తాజా సోషల్ మీడియా పోస్ట్ నెట్టింట పెద్ద చర్చకు దారితీసింది. ఆమె షేర్ చేసిన ఒక చిన్న యానిమేషన్ వీడియోతో అభిమానులు గందరగోళానికి గురయ్యారు. ముఖ్యంగా ఇప్పుడు మేము ముగ్గురం అయ్యామంటూ ఇచ్చిన క్యాప్షన్ చుట్టూ రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. ఇటీవల హీరో విజయ్ దేవరకొండను వివాహం చేసుకున్న రష్మిక.. పెళ్లి తర్వాత కూడా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులతో టచ్ లో ఉన్నారు. పెళ్లి ఫోటోలు, వీడియోలు ఇప్పటికీ ట్రెండ్ అవుతుండగా, ఈ కొత్త పోస్ట్ మాత్రం మరింత ఆసక్తిని రేకెత్తించింది. యానిమేషన్ వీడియోలో రష్మిక, విజయ్ కార్టూన్ రూపంలో కనిపిస్తారు. వీరి మధ్యలో ఒక చిన్న పొద్దుతిరుగుడు పువ్వు (సన్ ఫ్లవర్) ఉండటం ప్రత్యేకంగా కనిపించింది. ఆ వీడియో చూసిన వెంటనే అభిమానులు తమదైన అర్థాలు చేసుకోవడం ప్రారంభించారు. కొందరు ఇది గుడ్ న్యూస్ కు సిగ్నలా? రష్మిక ప్రెగ్నెంటా? అంటూ సందేహాలు వ్యక్తం చేస్తే, మరికొందరు క్యూట్ కాన్సెప్ట్ అంటూ ప్రశంసించారు. అయితే, అసలు విషయం మాత్రం వేరేలా ఉంది. ఆ పోస్ట్ కు ప్రెగ్నెన్సీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టమవుతోంది. రష్మిక చాలా కాలంగా రూ అనే పొద్దుతిరుగుడు పువ్వు క్యారెక్టర్ తో ఒక ప్రత్యేక యానిమేషన్ ప్రపంచాన్ని నిర్మిస్తున్నారని చెప్పాలి. ఆ క్యారెక్టర్ ఆమె వ్యక్తిత్వంలోని పాజిటివిటీ, ఉత్సాహాన్ని రిఫ్లెక్ట్ చేస్తోంది. ఆ యానిమేటెడ్ ప్రాజెక్ట్ ను ప్రముఖ కంటెంట్ ప్లాట్ ఫామ్ టెర్రబిలీ టైనీ టైల్స్ సహకారంతో రూపొందించారు. రష్మిక ఉ రూ పేరుతో ఈ యానిమేషన్ సిరీస్ సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. ఇందులో రష్మిక, రూ మధ్య ఉన్న అనుబంధాన్ని క్యూట్ స్టోరీల రూపంలో చూపిస్తున్నారు. ఇప్పుడు ఆ యానిమేషన్ ప్రపంచంలోకి విజయ్ ను కూడా తీసుకొచ్చారు. అంటే రష్మిక, రూ తోపాటు ఇప్పుడు విజయ్ కూడా డిజిటల్ ఫ్యామిలీ లో భాగమయ్యారు. క్యాప్షన్ కూడా దీనికి సంకేతం. అంటే, ఇది ఒక క్రియేటివ్ అనౌన్స్మెంట్ మాత్రమే కానీ, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన గుడ్ న్యూస్ కాదని స్పష్టమవుతోంది. అదే సమయంలో వీడియోలో కనిపించిన గుడ్డు బొమ్మ, సన్ ఫ్లవర్ వంటి ఎలిమెంట్లు కూడా కేవలం యానిమేషన్ లో భాగమే. వీటిని వాస్తవ జీవితంతో లింక్ చేయాల్సిన అవసరం లేదని తెలుస్తోంది. అయితే ఆ చిన్న క్లిప్ మాత్రం అభిమానుల్లో పెద్ద చర్చలు రేపింది. మొత్తంగా, రష్మిక చేసిన పోస్ట్ ఒక క్రియేటివ్ అప్డేట్ మాత్రమే. అయితే అభిమానుల ఊహాగానాలతో అది పెద్ద సెన్సేషన్ గా మారింది. సోషల్ మీడియాలో ఒక చిన్న పోస్ట్ కూడా ఎంత పెద్ద చర్చకు దారి తీస్తుందో మరోసారి స్పష్టమైంది. దీనిపై రష్మిక మళ్లీ స్పందిస్తారేమో వేచి చూడాలి.



## చీరకట్టులో క్యూట్ స్టెప్స్ తో అదరహో అనిపించిన కయాదు లోహర్.. వీడియో వైరల్!

మలయాళ ముద్దుగుమ్మ కయాదు లోహర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. టొవినో థామస్ సరసన ఆమె నటించిన పీరియాడిక్ మూవీ 'పల్లి చట్టంబి' త్వరలో విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా చీరకట్టులో మెరిసిన ఈ బ్యూటీ, స్టేజీపై వేసిన క్యూట్ స్టెప్స్ నెటిజన్లను ఫిదా చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ డ్యాన్స్ వీడియో నెట్టింట వైరల్ అవుతుండటంతో, సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఆ విశేషాలు చూద్దాం.. మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ నటిస్తున్న లేటెస్ట్ పీరియాడిక్ మూవీ 'పల్లి చట్టంబి'. ఈ సినిమాలో కయాదు లోహర్ కథానాయికగా నటిస్తోంది. సినిమా ప్రమోషన్స్ కోసం చిత్ర యూనిట్ ఏర్పాటు చేసిన ఒక ఈవెంట్‌లో కయాదు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇక అందమైన చీరకట్టులో స్టేజీపైకి వచ్చిన ఆమె, సాంగ్స్ కి తగ్గట్టుగా చాలా క్యూట్‌గా స్టెప్స్ వేశారు. ఆమె ఎనర్జీ, ఎక్స్‌ప్రెషన్స్ చూసి ఫ్యాన్స్ 'వావ్' అంటున్నారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (ట్విట్టర్)లో తెగ చక్కర్లు కొడుతోంది. డీజో జోస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా భారీ బడ్జెట్‌తో పీరియాడిక్ డ్రామాగా రూపొందుతోంది. కేరళ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కథలో కయాదు పాత్ర చాలా కీలకంగా ఉండబోతోంది. గతంలో 'ఫంకీ', 'డ్రాగన్' వంటి సినిమాలతో తన టాలెంట్ నిరూపించుకున్న ఈ అమ్మడు, ఇప్పుడు ఈ సినిమాతో సౌత్ ఇండియా మొత్తం ఫేమస్ అవ్వాలని చూస్తోంది. ముఖ్యంగా ఈ నెల 9వ తేదీన ఈ చిత్రం మలయాళంతో పాటు తెలుగులో కూడా గ్రాండ్‌గా విడుదల కాబోతుండటం విశేషం. టొవినో థామస్ ఇప్పటికే పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయనతో కయాదు జోడీ కట్టడం సినిమాకు పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. ప్రమోషన్స్‌లో వీరిద్దరి మధ్య ఉన్న కెమిస్ట్రీ చూస్తుంటే స్క్రీన్ మీద కూడా బాగా పండుతుందనిపిస్తోంది. ఒక పక్క పీరియాడిక్ యాక్షన్ సీక్వెన్స్, మరోపక్క అందమైన లవ్ స్టోరీతో ఈ సినిమా ఆడియన్స్‌ను అలరించడానికి సిద్ధమైంది. ఇక సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్లను మరింత జోరుగా నిర్వహిస్తోంది. మొత్తానికి కయాదు లోహర్ తన అందం, అభినయంతోనే కాకుండా డ్యాన్స్‌తో కూడా కుర్రకారు మనసు దోచేస్తోంది. ఒకవైపు గ్లామర్, మరోవైపు పెర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలు చేస్తూ కెరీర్‌లో దూసుకుపోతున్న ఆమెకు 'పల్లి చట్టంబి' ఎలాంటి హిట్ ఇస్తుందో చూడాలి. ఇక ఈ నెల 9న థియేటర్లలో రిలీజ్ కానున్న ఈ సినిమా కోసం టొవినో ఫ్యాన్స్ కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి ఈ వీకెండ్‌లో కయాదు లోహర్ మ్యాజిక్ బాక్సాఫీస్ వద్ద ఎలా పనిచేస్తుందో వేచి చూడాల్సిందే!

## జాబ్‌కే పరిమితం అవ్వొద్దంటున్న బాలీవుడ్ నటి



తన టాలెంట్ తో బాలీవుడ్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న

నటి ఫాతిమా సనా షేక్ మరోసారి తన అభిప్రాయాలతో వార్తల్లో నిలిచారు. దంగల్ మూవీలో గీతా ఫోగట్ పాత్రతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఆమె, ప్రస్తుతం తన కెరీర్ ఎంపికల విషయంలో స్పష్టమైన దృక్పథంతో ముందుకు సాగుతున్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ, తనను నిజంగా ఆకట్టుకునేది ఛాలెంజింగ్ రోల్స్ మాత్రమేనని, నటిగా ఎదగాలంటే సవాళ్లతో కూడిన కథలే అవసరమన చెప్పారు. కమర్షియల్ ఫార్ములాకు మాత్రమే పరిమితం కాకుండా, కంటెంట్ ఆధారిత పాత్రలపై ఫాతిమా చూపుతున్న ఆసక్తి ఆమె కెరీర్ దిశను స్పష్టంగా తెలియజేస్తోంది. నటనలో వైవిధ్యం సాధించాలనే తపన ఆమె మాటల్లో స్పష్టంగా కనిపిస్తోంది. కేవలం కెరీర్ గురించే కాకుండా, జీవితం గురించి కూడా ఆమె తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఎవరైనా కేవలం తమ ఉద్యోగానికి మాత్రమే పరిమితం కాకూడదని, మన గురించి మనం తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యమేనని చెప్పారు. ఈ వ్యాఖ్యలు యూత్‌కు ఒక స్పష్టమైన మెసేజ్‌ను ఇస్తున్నాయి. వ్యక్తిగత అభివృద్ధి, కొత్త విషయాలు నేర్చుకోవడం ఎంత ముఖ్యమో ఆమె ఈ సందర్భంగా వెల్లడించారు. ఇదిలా ఉంటే, నటిగా మాత్రమే కాకుండా మల్టీ టాలెంటెడ్ వ్యక్తిగా కూడా ఫాతిమా తనను తాను తీర్చిదిద్దుకుంటున్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma